TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

తెలంగాణ
# శాసనసభ

ఎడిటర్ పి. రాజేష్ తెలుగు దినపత్రిక

Published from Hyderabad, Rangareddy, Nalgonda, Mahabubnagar, Khammam | సంపుటి : 2 | సంచిక : 82 | పేజీలు : 8 | బుధవారం 21 ఆగస్టు 2024 | వెల : 4/-

రిపోర్టర్లు కావలెను...

తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవం కలిగిన అభ్యర్థులు కావలెను..

తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక నెట్వర్క్ ఇంచార్జ్
పి.వెంకటేష్
9949360937,9100900931

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రుటిని సకాలంలో పూర్తిచేయాలి

**3 నెలలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి..**

**రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



కరీంనగర్

రాబోయే 5 రోజుల పాటు భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. పెండింగ్ ధరణి దరఖాస్తుల స్క్రూటినీ పూర్తి చేయాలి. నూతన ఆర్ఓఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై వర్క్ షాప్ నిర్వహణ ఎల్ .ఆర్.ఎస్, భారీ వర్షాలు, ధరణి , ఆర్ఓఆర్ చట్టం పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రెవెన్యూ మంత్రి ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రుటిని కట్టుదిట్టంగా సకాలంలో పూర్తి చేయాలని, అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. - మిగతా3లో



## శక్తి బిల్లుతో మహిళలు, చిన్నారులపై ఆగడాలకు చెక్

- తమ ప్రభుత్వం శక్తి బిల్లును ఆమోదింపచేసే ప్రయత్నంలో ఉండగానే ప్రభుత్వాన్ని కూల్చివేశారు
- తమ ప్రభుత్వాన్ని కూలదోసిన వారు ఇప్పుడు అధికారంలో ఉన్నారు

## వారికి రుణాలివ్వండి

- బ్యాంకర్లతో ఉపముఖ్యమంత్రి..
- రుణాల మాఫీలో వారం ఆలస్యమైనా ఫలితం ఉండదని
- . రైతులకు మాత్రం నేటి వరకు రూ. 7,500 కోట్లు మాత్రమే చేరాయి
- ఉచితంగా 24 గంటల విద్యుత్తును అందిస్తున్నాం
- రెండు లక్షల రుణమాఫీ ద్వారా రైతులను రుణ విముక్తులను చేస్తున్నాం
- ఇది వ్యవసాయం అనుబంధ రంగాలను బలోపేతం చేస్తాయి



హైదరాబాద్

ప్రజా భవన్‌లో జరిగిన బ్యాంకర్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక కామెంట్స్ చేశారు. లెక్కలు కాదు ఆత్మ ఉండాలన్నారు. ఇప్పటి వరకు రూ. 18 వేల కోట్లు బ్యాంకులకు అందించామని.. రైతులకు మాత్రం నేటి వరకు రూ. 7,500 కోట్లు మాత్రమే చేరాయని అన్నారు. రుణాల మాఫీలో వారం ఆలస్యమైనా ఫలితం ఉండదని వ్యాఖ్యానించారు. గ్రామీణ ప్రాంతాలను వేగంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు ఉపముఖ్యమంత్రి తెలిపారు. వ్యవసాయ రంగం రాష్ట్రానికి వెన్నెముకగా భావిస్తామన్నారు. రుణమాఫీ, రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయం, భారీ మధ్య తరహా సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి నిధులు కేటాయిస్తున్నామని భట్టి తెలిపారు. ఉచితంగా 24 గంటల విద్యుత్తును అందిస్తున్నామన్నారు. రెండు లక్షల రుణమాఫీ ద్వారా రైతులను రుణ విముక్తులను చేస్తున్నామని.. ఇది వ్యవసాయం అనుబంధ రంగాలను బలోపేతం చేస్తాయని చెప్పుకొచ్చారు. వ్యవసాయంతో పాటు పారిశ్రామిక రంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం - మిగతా3లో

## అంతు చూస్తా



- దమ్ముంటే రాజీవ్ గాంధీ విగ్రహాన్ని టచ్ చేయండి
- చేతనైతే రాజీవ్ విగ్రహం ముట్టుకోండి..
- తాగుబోతులు, దొంగల విగ్రహాలకు సచివాలయం ముందు స్థానం లేదు
- అధికారం పోయినా బలుపు తగ్గలేదు
- బలుపును తగ్గించే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలు తీసుకుంటారు.
- కేటీఆర్ కు రేవంత్ వార్నింగ్

హైదరాబాద్

భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ జయంతిని కాంగ్రెస్ నేతలు ఘనంగా నిర్వహించారు. సోమాజిగూడలో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి సీఎం రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. పీసీసీ మాజీ చీఫ్ వీహెచ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పార్టీ ఇన్‌చార్జి మున్షీ, వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను నేతలు గుర్తుకుతెచ్చుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. "ఎవడికైనా చేతనైతే రాజీవ్ గాంధీ విగ్రహం ముట్టుకోండి. రాజీవ్ విగ్రహాన్ని ముడితే చెప్పు తెగే దాకా కొడుతాం. రాజీవ్ విగ్రహం ఎవరు ముడుతారో, ఎప్పుడు ముడుతారో చెపితే మా జగ్గారెడ్డిని పంపిస్తాం. తాగుబోతులు, దొంగల విగ్రహాలకు సచివాలయం ముందు స్థానం లేదు. తొందరలోనే రాజీవ్ విగ్రహాన్ని ఆవిష్కరించుకుందాం. పండగ వాతావరణంలో రాజీవ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుందాం. రాజీవ్ విగ్రహాన్ని పెడతామంటే తొలగిస్తామని కొందరు సన్నాసులు అంటున్నారు. అధికారం పోయినా బలుపు తగ్గలేదు. బలుపును తగ్గించే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలు తీసుకుంటారు. వాళ్ల అయ్య విగ్రహం పెట్టుకోవాలని కేటీఆర్ అనుకుంటున్నాడు. వాళ్ల అయ్య పోయేదెప్పుడు? విగ్రహాన్ని పెట్టేదెప్పుడు. ఉద్యమం ముసుగులో తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకొన్నారు. తాగుబోతు సన్నాసి విగ్రహం సెక్రటేరియట్ ముందు - మిగతా3లో

## విగ్రహాల లొల్లితో ప్రజలకు ఒరిగేదేముంది

- ఆ రెండు పార్టీలకు పుట్టగతులుండవ్..
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- రుణమాఫీ అంతా భోగస్. 70 శాతం రుణమాఫీ జరగనేలేదు.



హైదరాబాద్

దమ్ముంటే రుణమాఫీపై శ్వేత పత్రం విడుదల చేయాలి. అందరికీ రుణమాఫీ చేస్తే రైతులు రోడ్డెక్కి ఆందోళన చేయాల్సిన అవసరం ఏముంది? రుణమాఫీ అంతా భోగస్. 70 శాతం రుణమాఫీ జరగనేలేదు. రాష్ట్ర ప్రభుత్వానికి దమ్ముంటే రుణమాఫీపై శ్వేత పత్రం విడుదల చేయాలి, అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ - మిగతా3లో



## తొలి విడత ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

- తొలి విడత ఎన్నిక పోలింగ్‌కు నోటిఫికేషన్ విడుదల చేసిన సీఈసీ
- తొలి విడతలో మొత్తం 24 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు..
- జమ్మూ కశ్మీర్ అసెంబ్లీకి తొలి విడత పోలింగ్ సెప్టెంబర్ 18న జరగనుంది.


## రేవంత్ సర్కార్‌పై బీఆర్ఎస్ పోరాటం

- ధర్నాకు పిలుపు
- తెలంగాణలో 40 శాతం మంది రైతన్నలకు రుణమాఫీ జరగలేదు.
- సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ పూర్తయిందని చెబుతున్నారు
- మంత్రులు తలా ఓ మాట చెబుతూ రైతన్నలను అయోమయానికి గురి చేస్తున్నారు.
- అనేక ఆంక్షలు పెట్టి రైతన్నలను మోసం చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలి.




హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం రైతులకు చేసిన రుణ మాఫీపై ఇంకా రాద్ధాంతం నడుస్తూనే ఉంది. 40 శాతం మందికి రుణమాఫీ జరగలేదని బీఆర్ఎస్ ఆరోపిస్తుండగా.. ఆధార్, బ్యాంక్ అకౌంట్లు లాంటి సమస్యలతో నిలిచిపోయిన విషయం వాస్తవమేనని రేవంత్ సర్కార్ చెబుతున్న పరిస్థితి. ఈ క్రమంలో ఎల్లుండి (ఆగస్టు-22న) రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ ధర్నాలకు పిలుపునిచ్చింది. ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణ మాఫీ చేయాలని - మిగతా3లో





## తెలంగాణలో ఆరుగురు ఐఏఎస్‌లు బదిలీ

- జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆమ్రపాలికి పూర్తి బాధ్యతలు
- మూసీ రివర్ డెవలప్‌మెంట్ ఎండీగా దాన కిషోర్
- హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్‌గా కోట శ్రీవాత్సవ

హైదరాబాద్

తెలంగాణలో మరో ఆరుగురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో యంగ్ కలెక్టర్ ఆమ్రపాలి కాటాకు కీలక పదవి దక్కింది. ఆమెకు కొన్ని బాధ్యతలను తప్పించిన ప్రభుత్వం.. చివరికి కీలక పదవిలోనే కూర్చోబెట్టింది. - మిగతా3లో

# తొలి విడత ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

**శ్రీనగర్, ఆగస్టు 20:** జమ్మూ కశ్మీర్ అసెంబ్లీకి సంబంధించి తొలి విడత పోలింగ్‌కు కేంద్రం ఎన్నికల సంఘం మంగళవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసే ప్రక్రియ రేపటి నుంచి ప్రారంభం కానుంది. ఇక అభ్యర్థుల నామినేషన్ గడువు ఆగస్టు 27వ తేదీతో ముగియనుంది. ఆగస్టు 28వ తేదీతో అభ్యర్థి నామినేషన్ పరిశీలన గడువు తీరనుంది.



**తొలి విడతలో మొత్తం 24 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు..**

అదే విధంగా ఆగస్టు 30వ తేదీతో అభ్యర్థుల నామినేషన్ ఉపసంహరణ గడువు ముగియనుంది. జమ్మూ కశ్మీర్ అసెంబ్లీకి తొలి విడత పోలింగ్ సెప్టెంబర్ 18న జరగనుంది. ఈ తొలి విడతలో 24 అసెంబ్లీ స్థానాలు.. పంపోరి, త్రల్, పుల్వామా, రాజ్‌పురా, జైనపూరా, షోపియాన్, డిహెచ్ పొరా, కుల్గాం, దేవసార్, దూర్, కొకెర్నాగ్ (ఎస్టీ), పశ్చిమ అనంత్‌నాగ్, అనంత్‌నాగ్, శ్రీగుఫ్వారా-బిజ్బెహరా, షాంగూస్- అనంతనాగ్ తూర్పు, పెహల్గామ్, ఇంద్రవాల్, కిష్త్వారా, పెద్దర్ నాగ్సెనీ, భద్రవాహ్, దోడా, దోడా పశ్చిమ, రామబన్, బనిహెల్ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

**ఆగస్టు 16న ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన సీఈసీ..**

ఆగస్టు 16వ తేదీన జమ్మూ కశ్మీర్‌కు ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన సంగతి తెలిసిందే. 90 అసెంబ్లీ స్థానాలున్న ఆ రాష్ట్ర అసెంబ్లీకి మూడు విడతలుగా పోలింగ్ జరగనుంది. సెప్టెంబర్ 18వ తేదీన తొలి విడత పోలింగ్, సెప్టెంబర్ 25వ తేదీన రెండో విడత పోలింగ్, అక్టోబర్ 1వ తేదీన మూడో లేదా తుది విడత పోలింగ్ జరగనుంది. అక్టోబర్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కానుంది. దీంతో జమ్మూ కశ్మీర్ ఓటరు ఏ పార్టీకి పట్టం కట్టాడనే విషయం తేటతెల్లం కానుంది.

**దాదాపు దశాబ్దం తర్వాత అసెంబ్లీ ఎన్నికలు..**

ఇక 2014లో జమ్మూ కశ్మీర్ అసెంబ్లీకి చిట్ట చివరిగా ఎన్నికలు జరిగాయి. రెండోసారి అధికారం చేపట్టిన ప్రధాని మోదీ.. జమ్మూ కశ్మీర్ రాష్ట్రానికి సంబంధించిన ఆర్టికల్ 370ని రద్దు చేసింది. దీంతో ఈ ఆర్టికల్ రద్దు అనంతరం జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికలు ఇవి. దీంతో ఈ అసెంబ్లీ ఎన్నికలపై సర్వత్ర ఆసక్తి నెలకొంది.

## సుప్రీంకోర్టు ప్రస్తావించిన అరుణా షాన్ బాగ్ ఎవరు..

# గొలుసులతో కట్టేసి, పాశవికంగా!

ఢిల్లీ: కోల్ కతా వైద్యురాలి మృతి కేసు విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పనిచేసే చోట మహిళలు ఎదుర్కొంటోన్న వేధింపులపై సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డీవీ చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. వ్యవస్థలో లైంగిక హింస మూలాలు ఉన్నాయని పేర్కొంది. ఇందుకు అరుణా షాన్‌బాగ్ కేసు ఉదాహరణ అని పేర్కొంది.



**అరుణా షాన్ బాగ్ ఎవరు..?**

సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రస్తావించిన అరుణ్ షాన్ బాగ్ కూడా వైద్య సేవల్లో పనిచేశారు. 1967లో మహారాష్ట్ర కింగ్ ఎడ్వర్డ్ ఆస్పత్రిలో పనిచేశారు. డాక్టర్ సందీప్ సర్దేశాయ్ వద్ద విధులు నిర్వహించారు ఆమె కెరీర్ చక్కగా సాగుతున్న వేళ.. మరో ఏడాదిలో పెళ్లి చేసుకోవాలని ఎన్నో కలలు కన్నది. అయితే ఆ కలలన్నీ కల్లలయ్యాయి సోహన్ లాల్ అనే వార్డు బాయ్ లైంగిక దాడికి తెగబడ్డాడు. 1973 నవంబర్ 27వ తేదీన దారుణ ఘటన జరిగింది. గొలుసులతో కట్టేసి, అత్యంత పాశవికంగా లైంగికదాడి చేశాడు. దాంతో అరుణా షాన్ బాగ్ మెదడుకు తీవ్రంగా గాయమైంది. తర్వాత ఆమె కోమాలోకి వెళ్లి అచేతనంగా ఉండిపోయింది.

**పనిచేయని మెదడు!**

అరుణా షాన్ బాగ్ మెదడు ఎడమ భాగం పనిచేయలేదు. దాంతో మాట్లాడటం వీలు పడలేదు. కేఈఎం ఆస్పత్రిలో అరుణ కోసం ప్రత్యేక వార్డు కేటాయించారు. అప్పట్లో ఈ కేసు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అరుణను ఆ విధంగా చూసి మెర్సి కిల్లింగ్ (కారుణ్య మరణం)కు అనుమతి ఇవ్వాలని 2011లో జర్నలిస్ట్ ఒకరు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ విజ్ఞప్తిని సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించింది. దాదాపు నలభై ఏళ్లు అరుణ మంచానికే పరిమితమైంది. 2015లో న్యూమోనియా సోకి కన్నుమూసింది.

**కోల్ కతాలో కూడా అలానే..**

కోల్‌కతా ఆర్జీ కర్ ఆస్పత్రిలో సంజయ్ అనే వ్యక్తి వైద్యురాలిపై లైంగికదాడికి తెగబడ్డాడు. అతనితోపాటు మరికొందరు ఉన్నారని మృతురాలి పేరంట్స్ ఆరోపిస్తున్నారు. వైద్యురాలి మృతిపై దేశవ్యాప్తంగా ఆందోళనలు మిన్నంటాయి. సుప్రీంకోర్టు ధర్మాసనం ఆ కేసును సుమోటోగా స్వీకరించి, మంగళవారం నాడు విచారించింది. ఆ క్రమంలో సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ అరుణా షాన్ బాగ్ కేసును ఉదహరించారు.

# జమ్మూ కశ్మీర్‌కు ఖర్గే, రాహుల్

న్యూఢిల్లీ, ఆగస్టు 20: జమ్మూ కశ్మీర్ అసెంబ్లీకి ఎన్నికల నగారా మోగింది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం ఆ రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలే కాదు.. జాతీయ పార్టీలు సైతం వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నాయి. అలాంటి వేళ.. ఆగస్టు 21, 22 తేదీల్లో జమ్మూ కశ్మీర్‌లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతోపాటు ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పర్యటించనున్నారు. జమ్మూ, శ్రీనగర్‌లోని పార్టీ కీలక నేతలతోపాటు పార్టీ శ్రేణులతో వారు భేటీ కానున్నారు. ఈ ఎన్నికల్లో పార్టీ విజయావకాశాల కోసం తీసుకు కోవాల్సిన చర్యలపై వారితో వీరిరువురు చర్చిస్తారు. ఈ మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ ఎక్స్ వేదికగా వివరించారు. బుధవారం మధ్యాహ్నం ఖర్గే, రాహుల్ జమ్మూ చేరుకుంటారు. అనంతరం వారు.. పార్టీ శ్రేణులతో సమావేశమవుతారు. ఆ తర్వాత శ్రీనగర్ చేరుకుని.. పార్టీ కీలక నేతలతో భేటీ కానున్నారని వివరించారు. ఈ ఎన్నికల్లో ఇంత పార్టీలతో కాంగ్రెస్ పార్టీ జత కట్టే అవకాశముందని కేసీ వేణుగోపాల్ స్పష్టం చేశారు. అధికారంలోకి రాకుండా బీజేపీని నియంత్రించే క్రమంలో ఈ నిర్ణయం తీసుకునే అవకాశముందని పేర్కొన్నారు. మరోవైపు నాలుగు రాష్ట్రాలు.. హరియాణ, మహారాష్ట్ర, జమ్మూ కశ్మీర్, జార?ండ్ అసెంబ్లీలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శులు, ఇన్‌చార్జ్‌లు, స్కీనింగ్ కమిటీ సభ్యులతో సోమవారం న్యూఢిల్లీలో ఖర్గే, రాహుల్ సమావేశమై



చర్చించిన సంగతి తెలిసిందే. జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ మూడు విడుతల్లో జరగనున్నాయి. అందులోభాగంగా తొలి విడత నోటిఫికేషన్ మంగళవారం ఎన్నికల సంఘం విడుదల చేయనుంది. ఈ ఎన్నికల ఫలితాలు అక్టోబర్ 4వ తేదీ వెలువడనున్నాయి. ఆర్టికల్ 370 రద్దు అనంతరం జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికలు ఇవి. ఈ నేపథ్యంలో అధికారాన్ని హస్త గతం చేసుకునేందుకు అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ పార్టీలే కాకుండా.. ఆ రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలు సైతం ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తున్నాయి. ఇంకోవైపు బీజేపీ అగ్రనేతలు ప్రధాని మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌తోపాటు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సైతం జమ్మూ కశ్మీర్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనున్నారు.

## ఆ యాడ్స్‌ను రద్దు చేయండి.. యూపీఎస్సీకి లేఖ రాసిన కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్

యూపీఎస్సీ చైర్మన్‌కు కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ మంగళవారం లేఖ రాశారు. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌కి సంబంధించి జారీ చేసిన ప్రకటనలను రద్దు చేయాలని యూపీఎస్సీని కోరారు. లేటరల్ ఎంట్రీ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాల్లో ఖాళీల భర్తీ విధానంపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ క్రమంలో కేంద్రం వెనక్కి తగ్గింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు లేఖలో మంత్రి పేర్కొన్నారు. సామాజిక న్యాయంపై మోదీ ప్రభుత్వం దృష్టి సారించిందని.. ఈ నేపథ్యంలో ఈ అంశంపై సమీక్షించాల్సిన అవసరం ఉందన్నారు. 2005లో వీరప్ప మొయిలీ నేతృత్వంలోని రెండో అడ్మినిస్ట్రేషన్ రిఫార్మ్స్ డైరెక్ట్ ప్రవేశాలకు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపిందని.. 2013లో ఆరవ వేతన సంఘం సిఫారసులు సైతం అదే దిశలో ఉన్నాయని లేఖలో పేర్కొన్నారు. అయితే, అంతకు ముందు చాలా హై ప్రొఫైల్ కేసులు లేటరల్ ఎంట్రీకి వచ్చాయని.. గత ప్రభుత్వాల్లో వివిధ మంత్రిత్వ శాఖల కార్యదర్శులు, ఉడాయ్ లీడర్‌షిప్ తదితర కీలకమైన పోస్టుల్లో రిజర్వేషన్ లేకుండా లేటరల్ ఎంట్రీ హోల్డర్లకు అవకాశం ఇచ్చారన్నారు. 2014కి ముందు చాలా వరకు రిక్రూట్‌మెంట్లు కాంటాక్టు ప్రాతిపదికపై లేటరల్ ఎంట్రీ ద్వారా జరిగాయని.. తమ ప్రభుత్వం ఈ ప్రక్రియను సంస్థాగతంగా, బహిరం గంగా, పారదర్శకంగా చేసేందుకు ప్రయత్నించిందన్నారు. రాజ్యాంగంలో పేర్కొన్న సమానత్వం, సామాజిక న్యాయం సూత్రాలకు అనుగుణంగా ప్రవేశ ప్రక్రియ సామరస్యపూర్వకంగా ఉండాలని, ప్రత్యేకించి రిజర్వేషన్ నిబంధనల



నేపథ్యంలో ఉండాలని ప్రధాని భావిస్తున్నారన్నారు. ఇదిలా ఉండగా.. లేటరల్ ఎంట్రీ పద్ధతిలో 45 మంది సంయుక్త కార్యదర్శులు, ఉప కార్యదర్శులు, డైరెక్టర్ల నియామకానికి యూపీఎస్సీ ఇటీవల దరఖాస్తులు ఆహ్వానించగా.. దీన్ని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తప్పుపట్టారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాల రిజర్వేషన్లను లాక్కుంటున్నారని కేంద్రంపై విమర్శలు గుప్పించారు. ఉన్నత స్థానాల్లో అణగారిన వర్గాలకు ప్రాతినిధ్యం దక్కడం లేదన్న ఆయన.. లేటర్ ఎంట్రీ ద్వారా మరింత అందకుండా చేస్తున్నారన్నారు. అయితే, రాహుల్ వ్యాఖ్యలపై ఇప్పటికే కేంద్రమంత్రులు మండిపడ్డారు.

## శక్తి బిల్లుతో మహిళలు, చిన్నారులపై ఆగడాలకు చెక్

బద్లాపూర్ స్కూల్‌లో చిన్నారులపై లైంగిక వేధింపుల ఘటన కలకలం రేపడంతో శివసేన చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే ఈ ఉదంతంపై స్పందించారు. బద్లాపూర్ రైల్వే స్టేషన్‌లో ఈ ఘటనకు నిరసనగా స్థానికులు రైళ్లను నిలిపివేశారు. బద్లాపూర్ ఘటనపై జనాగ్రహం ఏ స్థాయిలో ఉందో అర్ధమవుతోందని ఉద్ధవ్ ఠాక్రే పేర్కొన్నారు. బద్లాపూర్ స్కూల్‌లో జరిగిన ఘటన దేశవ్యాప్తంగా ఎక్కడా జరగరాదని ఇది అత్యంత విచారకరమని ఠాక్రే ఆందోళన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం శక్తి బిల్లును ఆమోదింపచేసే ప్రయత్నంలో ఉండగానే ప్రభుత్వాన్ని ప్రస్తుత సీఎం ఏక్‌నాథ్ షిండే కూల్చివేశారని అన్నారు. తమ ప్రభుత్వాన్ని కూలదోసిన వారు ఇప్పుడు అధికారంలో ఉన్నారని వారు శక్తి బిల్లును ఆమోదించి నిందితులపై కఠిన చర్యలు చేపట్టాలని ఉద్ధవ్ ఠాక్రే డిమాండ్ చేశారు. కాగా, బద్లాపూర్ ఘటన తీవ్ర విచారకరమని శివసేన (యూబీటీ) ఎంపీ ప్రియాంక చతుర్వేది అన్నారు. పాలకులు మహిళా హక్కుల కోసం పోరాడతామని, వారికి న్యాయం చేస్తామని ప్రతిసారీ చెబుతుంటారని, కానీ ఎన్నికలు ముగిసిన తర్వాత మహిళల సమస్యలను ఏ ఒక్కరూ వినిపించుకోరని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. తమకు ముఖ్యమంత్రి లడ్కీ బహిన్ యోజన పథకం కింద ఎలాంటి ప్రయోజనాలు అవసరం లేదని, మహిళల భద్రతే ముఖ్యమని ఇవాళ బద్లాపూర్ ఘటనకు నిరసన వ్యక్తం చేస్తున్న వారు కోరుతున్నారని ఆమె వివరించారు.



## మంకీపాక్స్‌పై కేంద్ర ఆరోగ్యశాఖ అప్రమత్తం..

**సఫ్దర్‌జంగ్ ఆసుపత్రిలో ఐసోలేషన్ వార్డు ఏర్పాటు**



మంకీపాక్స్ ప్రపంచదేశాలను వణికిస్తున్నది. ఆఫ్రికా దేశాల్లో పెద్ద ఎత్తున కేసులు నమోదవుతున్న విషయం తెలిసిందే. రోజు రోజుకు మంకీపాక్స్ పలు దేశాలకు సైతం విస్తరిస్తున్నది. ఇప్పటికే ప్రపంచ ఆరోగ్య సంస్థ మెడికల్ హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించింది. మంకీపాక్స్‌పై భారత ప్రభుత్వం సైతం అప్రమత్తమైంది. వైరస్‌ను ఎదుర్కొనేందుకు దేశవ్యాప్తంగా అన్ని ప్రధాన దవాఖానాల్లో బెడ్‌లను రిజర్వ్ చేయడంతో పాటు ప్రధాన ల్యాబ్‌లను సైతం అప్రమత్తం చేసింది. వ్యాధి నిర్ధారణకు మార్గదర్శకాలను జారీ చేసింది. ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ ఆసుపత్రిలో రోగులకు ఐసోలేషన్ వార్డులను ఏర్పాటు చేసింది. చికిత్స చేయడంతో పరిశీలనలో ఉంచనున్నారు. ఢిల్లీ పరిధిలో పాజిటివ్ కేసులు నమోదైతే.. సదరు రోగులను సఫ్దర్‌జంగ్ ఆసుపత్రిలో చేర్పించనున్నారు. అలాగే, ఆల్ ఇంఇయా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో ఐదు పడకలను రిజర్వ్ చేశారు. ఆసుపత్రిలో చేరిన రోగుల్లో ఎవరికైనా మంకీపాక్స్ లక్షణాలు కనిపించినా.. మంకీపాక్స్ అనుమానిత కేసులు వచ్చినా వారిని ఆసుపత్రిలోనే ఏర్పాటు చేసిన బెడ్‌పై ఉంచి చికిత్స అందిస్తారు. ఢిల్లీలోని ఎయిమ్స్, రామ్ మనోహర్ లోహియా హాస్పిటల్, సఫ్దర్‌జంగ్ హాస్పిటల్, లేడీ హార్డింగ్ మెడికల్ హాస్పిల్స్‌ను మంకీపాక్స్‌ను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖ అధికారులు కోరారు. అలాగే, వైరస్‌ను ఎదుర్కొనేందుకు రాష్ట్రాల్లోని ఆసుపత్రులకు అవసరమైన మార్గదర్శకాలను సైతం కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖ జారీ చేసింది.

## కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా వ్యవహరిస్తున్న గవర్నర్ : సిద్ధరామయ్య

కర్నాటక గవర్నర్‌ను కాంగ్రెస్ నేతలు అవమానిస్తున్నారని కాషాయ నేతలు చేస్తున్న విమర్శలపై కర్నాటక సీఎం సిద్ధరామయ్య స్పందించారు. గవర్నర్‌ను తాము ప్రశ్నిస్తే అవమానించినట్లా అని నిలదీశారు. శశికళా జొల్లె, మాజీ మంత్రి మురుగేష్ నిరాని, జనార్ధన రెడ్డిపై ఫిర్యాదులున్నాయని సీఎం తెలిపారు. వీరిని ప్రాసిక్యూట్ చేసేందుకు తాము గవర్నర్‌ను కోరినా పర్మిషన్ ఇవ్వలేదని వివరించారు. గవర్నర్ పదవి అనేది రాజ్యాంగబద్ధమైనదని, రాష్ట్రపతి ప్రతినిధిగా ఆయన పనిచేయాలని, కేంద్రం ప్రతినిధిగా వ్యవహరించరాదని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. కాగా ముడా స్కామ్‌లో కర్నాటక సీఎం సిద్ధరామయ్య ప్రాసిక్యూషన్‌కు రాష్ట్ర గవర్నర్ అనుమతించడం కర్నాటక రాజకీయాలను కుదిపేసిన సంగతి తెలిసిందే. మరోవైపు ముడా స్కామ్‌లో కర్నాటక సీఎం సిద్ధరామయ్యపై బీజేపీ చేస్తున్న ఆరోపణలు సత్యదూరమని కాంగ్రెస్ సీనియర్ నేత పవన్ ఖేరా తోసిపుచ్చారు. రాజకీయ దురుద్దేశంతోనే సిద్ధరామయ్యపై కాషాయ పార్టీ అవినీతి ఆరోపణలు గుప్పిస్తోందని దుయ్యబట్టారు. బీజేపీ చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవాలు లేవని అన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో ఎన్నికైన తమ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు కాషాయ నేతలు ప్రయత్నించారని, మహారాష్ట్ర, జార?ండ్‌లో కూడా అదే జరిగిందని ఆరోపించారు. కాషాయ నేతలు ఇప్పుడు కర్నాటకలో సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్‌ను కూలదోసేందుకు కుటిల యత్నాలు చేస్తున్నారని, వారి ప్రయత్నాలు ఫలించబోవని పవన్ ఖేరా స్పష్టం చేశారు.




## చంద్రయాన్ 4, 5 డిజైన్లు పూర్తి.. కేంద్రం ఆమోదం కోసం ఎదురుచూస్తున్నాం: ఇస్రో చైర్మెన్

**న్యూఢిల్లీ:** చంద్రయాన్ ప్రాజెక్టుకు చెందిన కొత్త అప్‌డేట్స్ ఇచ్చారు ఇస్రో చైర్మెన్ డాక్టర్ ఎస్ సోమనాథ్. చంద్రుడి మీదకు వరుసగా వ్యోమనౌకలను పంపినట్లు చెప్పిన ఆయన.. చంద్రయాన్ 3 సక్సెస్ అయినట్లు వెల్లడించారు. అయితే ప్రస్తుతం చంద్రయాన్ 4, 5 ప్రాజెక్టు డిజైన్లు పూర్తి అయ్యాయని, ఆ డిజైన్లకు ప్రభుత్వం నుంచి అనుమతి కోసం ఎదురుచూస్తున్నట్లు ఇస్రో చైర్మెన్ తెలిపారు. ఎల్‌వీఎం3 రాకెట్ తయారీ ఖర్చును తగ్గించేందుకు ప్లాన్ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఎవీఎం3 రాకెట్ తరహాలో కొత్త రాకెట్‌ను అభివృద్ధి చేస్తున్నామని, ఇది పేలోడ్‌ను మూడు రెట్లు అధికంగా మోసుకెళు ్తందని ఆయన తెలిపారు. ఆగస్టు 23వ తేదీన జాతీయ అంతరిక్ష దినంగా పాటించనున్నట్లు చెప్పారు. 23ను నేషనల్ స్పేస్ డేగా కేంద్ర సర్కారు ప్రకటించిన విషయం తెలిసిందే.



# వారికి రుణాలివ్వండి..

-మొదటిపేజీ తరువాయి

ప్రాధాన్యతాంశంగా పరిగణిస్తుందన్నారు భట్టి విక్రమార్క. ఇన్నోవేటివ్ పాలసీలతో ముందుకు వెళు_న్నామన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అమెరికా, కొరియా దేశాల్లో పర్యటించి రూ. 36 వేల కోట్ల విలువైన ఎంఓఏలు కుదుర్చుకున్నారని డిప్యూటీ సీఎం వెల్లడించారు. సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల ద్వారా పెద్ద సంఖ్యలో ఉపాధి కలుగుతుందని.. వారికి విరివిగా రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని బ్యాంకర్లను కోరారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాలకు లక్ష కోట్లు వడ్డీ లేని రుణాలు రూపంలో ఇవ్వనున్నామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. వారికి సహకరించి పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడాలని బ్యాంకర్లకు సూచించారు భట్టి. 2024-25 ఆర్థిక సంవత్సరం మొదటి క్వార్టర్‌లో ప్రాధాన్యతా రంగాల అడ్వాన్సుల విషయంలో వివిధ విభాగాల్లో బ్యాంకులు



సానుకూల పనితీరును కనబరిచినందుకు సంతోషిస్తున్నానని అన్నారు. మొదటి క్వార్టర్‌లోనే ప్రాథమిక రంగం కింద బ్యాంకులు ఇప్పటివరకు 40.62% వార్షిక రుణ ప్రణాళికలో భాగంగా లక్ష్యాన్ని సాధించడం అభినందనీయం అన్నారు. రాష్ట్రం నగదు నిల్వల నిష్పత్తి మొదటి క్వార్టర్‌లో 127. 29 శాతానికి మెరుగుపడడం మరో ఆసక్తికరమైన అంశం అని అన్నారు. భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి అని.. ఇతర రాష్ట్రాల కంటే తెలంగాణ ముందంజలో ఉండేలా తమ ప్రభుత్వం వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని ఉపముఖ్య మంత్రి చెప్పారు. వరి ఉత్పత్తిలో పెరుగుదల అంశం.. ఎఫ్‌సీఐకి వరిని సరఫరా చేసే రాష్ట్రాల్లో ప్రధాన రాష్ట్రంగా ఎదగడానికి వీలు కల్పిస్తుందన్నారు. రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ సాగుకు మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వం అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందిస్తుందన్నారు. రాబోయే త్రైమాసికంలో నిర్దేశించిన రుణ ప్రణాళికను అధిగమించేందుకు బ్యాంకర్లు కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు భట్టి పేర్కొన్నారు.

# రేవంత్ సర్కార్‌పై బీఆర్ఎస్ పోరాటం

-మొదటిపేజీ తరువాయి

డిమాండ్ చేస్తూ 22న మండల, నియోజకవర్గ కేంద్రాల్లో బీఆర్ఎస్ ధర్నాకు దిగుతోంది. ధర్నాకు సంబంధించి ఈ కీలక ప్రకటనను మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ప్రకటించారు.

**ఆగదు.. ఆగదు..!**

' తెలంగాణలో 40 శాతం మంది రైతన్నలకు రుణమాఫీ జరగలేదు. సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ పూర్తయిందని చెబుతున్నారు. మంత్రులు తలా ఓ మాట చెబుతూ రైతన్నలను అయోమయానికి గురి చేస్తున్నారు. అనేక ఆంక్షలు పెట్టి రైతన్నలను మోసం చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలి. వెంటనే అందరికీ వ్యవసాయ రుణమాఫీ చేస్తామని ప్రకటన చేయాలి. అప్పటిదాకా ప్రభుత్వం పైన మా పోరాటం ఆగదు. అందులో భాగంగానే ఈనెల 22న రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేస్తున్నాం' అని కేటీఆర్ ప్రకటించారు.

**తలాతోక లేకుండా..!**

రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రూ.31 వేల కోట్ల రుణమాఫీ పూర్తి చేసినట్టు చెప్పడం హాస్యాస్పదమని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. రుణమాఫీపై కాంగ్రెస్ పార్టీ నాయకులు తలాతోక లేకుండా రోజుకో తీరుగా మాట్లాడటం సిగ్గుచేటని మండిపడ్డారు. ముఖ్యమంత్రేమో రుణమాఫీ పూర్తి చేసినట్లు డబ్బా కొడుతున్నారని.. మంత్రులు, ఎమ్మెల్యేలు మాత్రం రుణమాఫీ పూర్తి కాలేదంటున్నరని అన్నారు. మొన్న ఖమ్మం వేదికగా సీఎం రేవంత్ రెడ్డి రూ.18వేల కోట్లతో రుణమాఫీ పూర్తిగా చేసినట్లు ప్రకటించారన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రుణమాఫీ పూర్తికాలేదని.. ఇంకా 12 వేల కోట్లు కూడా విడుదల చేస్తామన్నారని తెలిపారు. మరో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఇంకా 17 లక్షల మంది రైతులకు రుణమాఫీ కాలేదంటున్నారన్నారు. ఇక ఈరోజు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలోనే పచ్చి అబద్దం చెప్పారని అన్నారు. ఏకంగా 31వేల కోట్ల రుణమాఫీ పూర్తి చేసినట్లు ప్రకటించారని.. ఏది నిజం. ఇందులో ఎవరి మాటలు నమ్మాలో ముఖ్యమంత్రి




చెప్పాలన్నారు. ఒకవైపు రుణమాఫీ కాక రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఆందోళనలు చేస్తున్నారన్నారు. భరోసా ఇవ్వాల్సిన ముఖ్యమంత్రి, మంత్రులు నోటికొచ్చినట్లు మాట్లాడి మరింత గందరగోళం సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

నా మాటలు గుర్తుపెట్టుకో చీఫ్ మినిస్టర్.. రేవంత్ రెడ్డికి కేటీఆర్ వార్నింగ్

తెలంగాణ సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి ధ్వజమెత్తారు. తాము అధికారంలోకి వచ్చిన తొలిరోజే బాబాసాహెబ్ అంబేడ్కర్ సచివాలయం పరిసరాల్లోని చెత్తను తొలగిస్తామని విమర్శించారు. నా మాటలు గుర్తుపెట్టుకో చీఫ్ మినిస్టర్ అని రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. నీలాంటి ఢిల్లీ గులాములు తెలంగాణ ఆత్మగౌరవాన్ని, తెలంగాణ ఖ్యాతిని అర్థం చేసుకోలేరని సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ వ్యాఖ్యానించారు. చిన్న పిల్లల ముందు చెత్త మాటలు మాట్లాడిన రేవంత్ రెడ్డి నైజం, వ్యక్తిత్వం ఆయన పెంపకాన్ని సూచిస్తుందని అన్నారు. మానసిక రుగ్మత నుంచి రేవంత్ రెడ్డి త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని ఆకాంక్షించారు.

రాష్ట్రంలోని పరిస్థితులు ఎలా ఉన్నాయో వివరించేందుకు ఇవే తార్కాణాలు అని ట్విట్టర్ వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రెండు ఫొటోలను కూడా ఆయన షేర్ చేశారు. నిజామాబాద్‌లో పోలీసుల వేధింపులతో విసుగుచెందిన ఓ స్వీట్ షాపు యజమాని తన దుకాణాన్ని మూసివేస్తూ ఒక బ్యానర్ పెట్టారని తెలిపారు. ఒకవైపు ఇలా నిజామాబాద్‌లో చిన్న వ్యాపారులను వేధించడంలో బిజీగా ఉంటే.. మరోవైపు వరంగల్‌లోని రద్దీ రహదారిపై నిర్వహించిన కాంగ్రెస్ మంత్రి కొండా సురేఖ పుట్టిన రోజు వేడుకల్లో ఏసీపీ పాల్గొన్నారని వెల్లడించారు. ఈ వేడుకల్లో క్రాకర్స్ కాల్చడం వల్ల అమాయకులు గాయపడ్డారని మండిపడ్డారు.

# ప్రాంతీయ పార్టీలపై గులాబీ అధ్యయనం

**హైదరాబాద్ :** పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం డీఎంకే బాటలో నడవాలని బీఆర్ఎస్ నిర్ణయించినట్టు తెలుస్తోంది. కేటీఆర్ నేతృత్వంలోని పార్టీ సీనియర్ నేతల బృందం.. వచ్చే నెలలో చెన్నై పర్యటించనుంది. బీఆర్ఎస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంపై దృష్టి సారించింది. ఈ నేపథ్యంలోనే తమిళనాడు పర్యటన చేయాలని గులాబీ నేతలు నిర్ణయించారు. పార్టీని మరింత పటిష్ఠం చేయడం కోసం అనుసరించాల్సిన మార్గాలను అన్వేషిస్తోంది. దేశ రాజకీయాల్లో సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ప్రాంతీయ పార్టీల పనితీరును పరిశీలిస్తోంది.దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తున్న (డీఎంకే) ద్రవిడ మున్నేట్ర కజగం నిర్మాణం, పనితీరుపై బీఆర్ఎస్ ఫోకస్ పెట్టింది. తమిళనాడుకు చెందిన డీఎంకే తరహాలోనే బీఆర్ఎస్ కూడా ఉద్యమ పార్టీ కావడంతో.. ఆ పార్టీపై అధ్యయనం చేయాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన డీఎంకే.. ఎదురైన ఆటుపోట్లను ఎలా అధిగమించిందనే అంశాన్ని అధ్యయనం చేయాలని బీఆర్ఎస్ భావిస్తోంది.దీనికోసం కేటీఆర్ నేతృత్వంలోని పార్టీ సీనియర్ నేతల బృందం సెప్టెంబర్లో చెన్నైలో పర్యటించనుంది.తమిళనాడులో క్షేత్రస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు డీఎంకే సంస్థాగత నిర్మాణం తోపాటు.. ఇతర అంశాలను వారం రోజుల పాటు ఈ బృందం అధ్యయనం చేయనుంది. పార్టీ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ నేతృత్వంలో ఆంజనేయ గౌడ్, తుంగ బాలు వంటి యువ నేతలు చెన్నైలోని డీఎంకే ప్రధాన కార్యాలయం.. అన్నా అరివాలయంను సందర్శించడం ప్రాధాన్యత సంతరించుకుంది. వచ్చే నెలలో జరగబోయే పర్యటనలో కేటీఆర్ సహా.. సీనియర్ నేతలు




పాల్గొననున్నారు.అధికారం కోల్పోయిన తర్వాత.. ఓటమికి గల కారణాలపై ఇప్పటికే ఓ అంచనాకు వచ్చిన కేసీఆర్.. పొరపాట్లను సరిద్దుకునే ప్రయత్నం చేస్తున్నారు. అటు బీఆర్ఎస్ నేతలు ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ.. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నారు. కీలక నేతలు కేటీఆర్, హరీశ్ రావు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాల్లో తప్పులపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ విమర్శలు గుప్పిస్తున్నారు. ముఖ్యంగా రైతు రుణ మాఫీపై బీఆర్ఎస్ గట్టిగా పోరాడుతోంది. రుణ మాఫీ కానీ రైతుల పక్షాన నిలుస్తోంది.బీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి ఉత్తర తెలంగాణ జిల్లాల ప్రజలు ఆ పార్టీకి మద్దతు ఇస్తున్నారు. కానీ.. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని విధంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఫలితాలు వచ్చాయి. దీంతో మళ్లీ ఆ జిల్లాలపై పట్టు సాధించేందుకు బీఆర్ఎస్ అడుగులు వేస్తోంది. ఆ జిల్లాల్లో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలోనే పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులతో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు.

## ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రుటిని సకాలంలో పూర్తిచేయాలి..

-మొదటిపేజీ తరువాయి

మంగళవారం ఖమ్మం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సిఎస్ శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఎల్.ఆర్.ఎస్, భారీ వర్షాలు, ధరణి, ఆర్.ఓ.ఆర్. చట్టం పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్. కు సంబంధించి దాదాపు 20 లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటి స్క్రూటినీ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం త్వరితగతిన పూర్తి చేసేలా జిల్లా కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ చూపించి సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. సిబ్బంది కొరత ఉన్నచోట అవసరమైతే తాత్కాలిక ప్రాతిపదికన అదనపు సిబ్బందిని నియమించుకొని పనులు పూర్తిచేయాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులలో అవసరమైన సమాచారాన్ని క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలను సేకరించాలని, జిల్లాలో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రకారం అవసరమైన బృందాలను ఏర్పాటు చేసి వారు వివరాలు సేకరించి యాప్ లో నమోదు చేసేలా చూడాలని మంత్రి పేర్కొన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను సర్వే నెంబర్ల వారీగా సంబంధిత రెవెన్యూ గ్రామం, మున్సిపాలిటీ లలో బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన చేసి జిపిఎస్ ద్వారా సదరు భూమి కో ఆర్డినేట్స్ పక్కాగా నమోదు చేస్తారని, అదే సమయంలో ఈ భూములు నీటి వనరుల బఫర్ జోన్, నాలా, చెరువులు, హెరిటేజ్ బిల్డింగ్, డిఫెన్స్ ల్యాండ్ పరిధిలోవి కావని ధ్రువీకరించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ 3 నెలలో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ ద్వారా ఎక్కడ ప్రభుత్వ భూమికి నష్టం కలగవద్దని, అదే విధంగా నీటి వనరులు, కాలువలు చెరువుల ఆక్రమణలకు పాల్పడలద్దని అధికారులకు సూచించారు.

రాబోయే ఐదు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, నీటి వనరుల నిర్వహణ సమర్థవంతంగా ఉండాలని అన్నారు.

ధరణి పోర్టల్ లో పెండింగ్ ఉన్న దరఖాస్తుల స్క్రుటిని పూర్తి చేసి పరిష్కరించాలని, తిరస్కరించే దరఖాస్తులకు సదరు కారణాలు తెలియజేయాలని అన్నారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నూతన ఆర్ఓఆర్ చట్టం ముసాయిదా బిల్లు ప్రతిపాదించిందని, దీని పై జిల్లా లలో ఆగస్టు 23, 24వ తేదీలలో వర్క్ షాప్ నిర్వహించి, ముసాయిదా బిల్లులో చేయాల్సిన మార్పులు, మెరుగైన సూచనలు ఏవైనా ఉంటే ఫీడ్ బ్యాక్ రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి అందజేయాలని మంత్రి సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

## విగ్రహాల లొల్లితో ప్రజలకు ఒరిగేదేముంది

-మొదటిపేజీ తరువాయి

చేశారు. కరీంనగర్ కలెక్టరేట్ వద్ద మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. ఏమన్నారంటే. రుణమాఫీ అంతా భోగస్. 70 శాతం మంది రైతులకు రుణమాఫీ జరగనేలేదు. దీనికి ప్రభుత్వం నుండి సమాధానం లేదు. వాళ్లకు నిజంగా చిత్తుశుద్ధి ఉంటే శ్వేత పత్రం విడుదల చేయాలి. ఎంత మంది రైతులు రుణం తీసుకున్నారు? ఎంత డబ్బు అప్పు తీసుకున్నరు? ప్రభుత్వం ఎంత మాఫీ చేసిందో గణంకాలతోసహా శ్వేత పత్రం విడుదల చేయండి. అంతే తప్ప అబద్దాలతో రైతులను మోసం చేయొద్దని కోరుతున్నా. మీరు నిజంగా రుణమాఫీ చేస్తే రైతులు రొడ్డెక్కి ఎందుకు ఆందోళన చేస్తున్నరు?

రైతులకు భరోసా రాలేదు. నిరుద్యోగులకు నిరుద్యోగ భ్రుతి ఇవ్వలే. మహిళలకు తులం బంగారం, నెలకు రూ.2500 లు ఇవ్వలేదు. ఇవన్నీ అడుగుతుంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చర్చను దారి మళ్లించేందుకు రాజీవ్ విగ్రహంపై సవాళ్లు, ప్రతివాళ్లు విసరుకుంటున్నరు. ఇప్పుడు చర్చ జరగాల్సింది విగ్రహాల గురించి కాదు. 6 గ్యారంటీలపైనే చర్చ జరగాలి. వీటిపై దారి మళ్లిస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు పుట్టగతులుండవు.

## తెలంగాణలో ఆరుగురు ఐఏఎస్‌లు బదిలీ..

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో ఆరుగురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేయడంతో పాటు అదనపు బాధ్యతలు అప్పగించింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా ఆమ్రపాలికి పూర్తి స్థాయి బాధ్యతలను అప్పగించింది. హెచ్ఎండీఏ, మూసీ అభివృద్ధి, హెచ్‌జీసీఎల్ అదనపు బాధ్యతల నుంచి ఆమ్రపాలిని ప్రభుత్వం రిలీవ్ చేసింది. మూసీ అభివృద్ధి కార్పోరేషన్ ఎండీగా దాన కిశోర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించింది. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ ఎండీగా సర్ఫరాజ్ అహ్మద్‌కు అదనపు బాధ్యతలు ఇవ్వగా.. హైదరాబాద్ మెట్రో డెవలప్‌మెంట్ అథారిటీ జాయింట్ కమిషనర్‌గా కోట శ్రీవాస్తవ, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా చహత్ బాజ్‌పాయ్, హైదరాబాద్ జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఐఏఎస్ అధికారి మయాంక్ మిత్తల్‌ను బదిలీ చేసింది.

## అంతు చూస్తా

-మొదటిపేజీ తరువాయి

పెడుతారా?. తెలంగాణను దోచుకున్న దొంగ విగ్రహం పెట్టాలా" అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.



**మీరు చింతమడకకే పరిమితం..**

"పొద్దున లేస్తే తాగేవాడి విగ్రహాన్ని సెక్రటేరియట్ ముందు పెడుతారా? నీ అయ్య విగ్రహం కోసం రాజీవ్ విగ్రహాన్ని తొలగించాలని అంటావా?. అధికారంలోకి వస్తే అని మాట్లాడుతున్నాడు... బిడ్డా.. మీకు అధికారం ఇక కలనే.. ఇక మీరు చింతమడకకే పరిమితం. పదేళ్లు తెలంగాణ తల్లి విగ్రహం పెట్టని వాళ్లు ఇప్పుడు తెలంగాణ తల్లి విగ్రహం గురించి మాట్లాడుతున్నారు. డిసెంబర్ 9న సచివాలయం లోపల తెలంగాణ విగ్రహం ఏర్పాటు చేసే బాధ్యత మాది. మా చిత్తశుద్ధిని ఏ సన్నాసి శంకించనవసరం లేదు. విచక్షణ కోల్పోయి అర్థంపర్థం లేని మాటలు మాట్లాడితే తెలంగాణ సమాజం మిమ్మల్ని సామాజిక బహిష్కరణ చేస్తుంది. కలలో కూడా నీకు అధికారం రాదు. పది సంవత్సరాల్లో తెలంగాణ తల్లి విగ్రహం గుర్తు రాలేదా? బీఆర్ఎస్ నాయకులు ఇష్టమున్నట్టు మాట్లాడితే సామాజిక బహిష్కరణ చేస్తాం. డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం పెడతాం" అని అన్నారు.

**రాజీవ్‌పై రేవంత్ ప్రశంసలు..**

"దేశ యువతకి రాజీవ్ గాంధీ స్ఫూర్తి. విప్లవాత్మకమైన చైతన్యానికి కారణం రాజీవ్ గాంధీ. ఇండియా ప్రపంచంతో పోటీ పడుతుందని గుర్తించింది రాజీవ్ గాంధీ. టెక్నాలజీ మాత్రమే కాకుండా సామాజిక చైతన్యం ఉన్న వ్యక్తి రాజీవ్ గాంధీ. మహిళలకు ప్రాధాన్యం ఉండాలని మహిళా సాధికారతకు అడుగులు వేసినవారు రాజీవ్ గాంధీ. దేశ సమగ్రత కోసం రాజీవ్ ప్రాణత్యాగం చేశారు. ఒలింపిక్స్‌లో చిన్న దేశం సౌత్ కొరియా కంటే ఇండియా ప్రదర్శన పేలవంగా ఉంది. 1921 నుంచి 1931 వరకు గాంధీ నడిపిన పత్రిక పేరు యంగ్ ఇండియా. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ త్వరలోనే నెలకొల్పుతాం" అని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు.

# సంపాదకీయం

## సవాల్ విసురుతున్న మంకీ పాక్స్

ప్రపంచానికి మంకీపాక్స్ కొత్త సవాల్ విసురుతోంది. ఆఫ్రికా దేశాల్లో హఠాత్తుగా కేసులు పెరిగిపోవడం, మిగిలిన దేశాలకు కూడా ఇది చాపకింద నీరులా వేగంగా వ్యాపిస్తుండటంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించింది. డబ్ల్యూహెచ్ఓ ఈ తరహా హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించడం రెండేళ్లలో ఇది రెండోసారి. 2022లో కూడా మంకీ పాక్స్‌ను హెల్త్ ఎమర్జెన్సీగా డబ్ల్యూహెచ్ఓ ప్రకటించింది. ఎం-పాక్స్‌గా పిలిచే మంకీ పాక్స్ వైరస్ ఇతర దేశాలకు కూడా వ్యాపించడంతో అటు ఆఫ్రికా దేశాలతో పాటు ఇటు ప్రపంచ దేశాలు గజగజ వణికిపోతున్నాయి.కరోనా తర్వాత అంతటి రేంజ్ లో భయానకంగా ఈ వ్యాధి మారింది. మంకీపాక్స్ వైరస్ ప్రపంచ దేశాలకు విస్తరిస్తోందని ఆందోళన వ్యక్తం చేసింది. తాజాగా ఆఫ్రికన్ యూనియన్ హెల్త్ ఏజెన్సీ తెలిపిన లెక్కల ప్రకారం జనవరి నుంచి ఆఫ్రికాలో ఎంపాక్స్ కేసులు 18,737కు చేరినట్లు, మృతుల సంఖ్య 541కు చేరినట్లు తెలుస్తోంది. తొలుత ఆఫ్రికాకే పరిమితమైన ఈ ప్రాణాంతక వైరస్ క్రమంగా ప్రపంచమంతా వేగంగా వ్యాపిస్తోందని, అప్రమత్తంగా లేకుంటే ప్రాణానికే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని చిఊూ హెచ్చరికలు జారీ చేసింది. గతంలో కూడా మంకీపాక్స్ వైరస్ వెలుగు చూసినప్పటికీ ఈసారి మరింత ప్రమాదకరంగా మారే ప్రమాదం పొంచి ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తోంది . ఆఫ్రికా దేశాలతో పాటు మన పక్క దేశం పాకిస్థాన్‌లోనూ ఎంపాక్స్ కేసులు గుర్తించినట్లు చిఊూ ప్రకటించడంతో టెన్షన్ మరింత ఎక్కువైంది.మంకీ పాక్స్ వ్యాధి ఆఫ్రికా దేశాల్లో దశాబ్దాలుగా ఉంది. మరీ ముఖ్యంగా కాంగో దేశంలో ఈ వ్యాధి తీవ్రత చాలా ఎక్కువగా ఉంది. 1970లో తొలిసారి ఈ వ్యాధి ఆ దేశంలో వెలుగుచూసింది. కాంగోకు చెందిన 9 నెలల బాలుడికి మంకీ పాక్స్ సోకినట్లు నిర్ధారణ అయ్యింది. ఇది ప్రపంచంలో ఓ మనిషికి సోకిన తొలి మంకీ పాక్స్ వైరస్ కేసు. వాస్తవానికి పరిశోధనల కోసం తీసుకొచ్చిన కోతుల్లో మొట్టమొదటిసారి ఈ వ్యాధిని 1958లో డెన్మార్క్‌లో గుర్తించారు. అందుకే దీనికి మంకీ పాక్స్ అని పేరు పెట్టారు. మంకీపాక్స్ కేసు 2022లో మన దేశంలో కేరళలో కూడా ఒకటి నమోదైంది. జంతువుల నుంచి మనిషికి.. మనిషి నుంచి మనిషి ఈ వైరస్ వ్యాపిస్తుంది. కోతులు, ఉడతలు, ఎలుకలు కొరకడం, గోళ్లతో గీకడం, వాటికి దగ్గరగా ఉండటం, లేదా సరిగ్గా ఉడకకుండా వాటిని తినడం ద్వారా ఈ వైరస్ వాటి నుంచి మనుషులకు వ్యాపిస్తుంది. ఆఫ్రికా దేశాల్లో తొలినాళ్లలో వేటగాళ్లు ఎక్కువగా ఈ వైరస్ బారినపడినట్లు గణాంకాలు తేటతెల్లం చేస్తున్నాయి.దశాబ్ధాలుగా మంకీ పాక్స్ వస్తూ పోతూ కాంగో సహా ఆఫ్రికా దేశాల్లో జనానికి ప్రత్యక్ష నరకం చూపుతోంది. పాత వ్యాధి కొత్త రూపు సంతరించుకొని ఇప్పుడు యావత్ ప్రపంచ దేశాలను భయపెడుతోంది. గతేడాది జనవరి నుంచి ఇప్పటి వరకు కాంగోలో 27వేలకు పైగా కేసులు నమోదయ్యాయి. 1100 మరణాలు సంభవించాయి. మంకీపాక్స్ అనే వైరస్ నుంచి ఈ వ్యాధి ప్రబలుతోంది. ఈ కేసులు పెరుగుతుండటంతో ఇది కూడా కోవిడ్ తరహాలో ప్రాణాంతకంగా మారే అవకాశముందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.ప్రస్తుతం మనిషి నుంచి మనిషికి ఈ ఎం పాక్స్ వైరస్ అత్యంత వేగంగా విస్తరించడం యావత్ ప్రపంచ దేశాలను ఆందోళనకు గురిచేస్తోంది. గర్భిణి మహిళ ఈ వైరస్ బారినపడితే.. గర్భాశయంలోని శిశువుకు కూడా ఈ వైరస్ వ్యాపించే అవకాశముంది. సెక్స్ కారణంగా ఇది ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుందని ఇప్పటి వరకు నిర్ధారణ కాలేదు. అయితే వైరస్ బారినపడి చర్మపు పగుళ్లు ఉండిన వ్యక్తితో మరో వ్యక్తి చర్మం రాపిడి జరిగితే వైరస్ వ్యాపించే అవకాశముందని వైద్య నిపుణులు చెబుతున్నారు.జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పి, అలసట, వాపుతో పాటు చీము నిండిన పొక్కులు ఎంపాక్స్ వైరస్ సోకిన వ్యక్తుల్లో సాధారణ లక్షణాలుగా కనిపిస్తాయి. ఈ పొక్కులు ముఖంపై మొదలై క్రమంగా శరీరమంతా విస్తరిస్తున్నాయి. సాధారణంగా ఈ పరిస్థితి రెండు నుంచి నాలుగు వారాలు ఉంటోంది. ఏ చికిత్స తీసుకోకున్నా అది తగ్గిపోతుంది కానీ.. ఆ తర్వాత దాని వల్ల రకరకాల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. కొన్ని సందర్భాల్లో అది ఏకంగా మరణానికీ దారితీస్తుండటం ఆందోళన కలిగించే అంశం. మరీ ముఖ్యంగా రోగనిరోధకశక్తి తక్కువ ఉండేవాళ్లు, అప్పటికే కొన్ని దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు ఈ వైరస్ బారిన పడితే ఇక కోలుకోవడం కష్టంగా మారుతోంది.కొన్నేళ్లుగా ఆఫ్రికా దేశాలకు మాత్రమే పరిమితమైన ఈ వ్యాధి.. ఇప్పుడు ఇతర దేశాలకు కూడా వ్యాపిస్తూ ప్రపంచ దేశాలను హడలెత్తిస్తోంది. ప్రస్తుతం ఈ వ్యాధి ప్రభావం 116 దేశాలపై ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. ఈ ఏడాది ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటికే 15,600 మంకీ పాక్స్ కేసులు నమోదవ్వగా 537 మంది మృతి చెందారు. ఇప్పటి వరకు తూర్పు, పశ్చిమ, మధ్య ఆఫ్రికా దేశాల్లో ఉన్న ఎం-పాక్స్ ఇప్పుడు అమెరికా, యూరోప్‌కు కూడా వ్యాపించింది. స్వీడన్, పాకిస్థాన్ దేశాల్లోనూ తొలి పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. అయితే భారత్‌లో ప్రస్తుతం ఈ కేసులు ఏవీ నమోదుకాలేదు.ప్రస్తుతం ఈ వ్యాధికి ఎటువంటి చికిత్స లేదు. లక్షణాలను బట్టి చికిత్స అందించడం ప్రస్తుతానికి ఉన్న మార్గం. స్మాల్ పాక్స్ కోసం రూపొందించిన మూడు వ్యాక్సిన్స్ మంకీపాక్స్ నివారణకు కూడా కూడా ఆమోదించారు. అయితే వీటికి ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇంకా ధృవీకరించలేదు. ఇప్పుడు ఎం-పాక్స్‌ను హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించడంతో దీనిపై పరిశోధనకు, వైద్య సాధనాల అందుబాటు పెంచేందుకు నిధుల వెసులుబాటు పెరుగుతుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఎం పాక్స్ కేసులతో ప్రపంచ దేశాలు అలెర్ట్ అయ్యాయి. ఇతర దేశాల నుంచి తమ దేశానికి ఈ వైరస్ సోకకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నాయి. మంకీ పాక్స్ కేసులతో అప్రమత్తమైన చైనా.. తమ దేశానికి వచ్చేవారికి స్క్రీనింగ్ టెస్టులు చేస్తోంది.ప్రపంచ వ్యాప్తంగా మంకీ పాక్స్ వైరస్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఇటు భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. కరోనా మహమ్మారిని ఎదుర్కొన్న తరహాలోనే మంకీ పాక్స్ వైరస్ ను ఎదుర్కొనేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ప్రధాని మోదీ అధికారులను ఆదేశించారు. మంకీపాక్స్‌ను ఎదుర్కొనే విషయంలో సన్నద్ధతపై ప్రిన్సిపల్ సెక్రటరీ నేతృత్వంలో హై లెవల్ రివ్యూ నిర్వహించారు. రాష్ట్రాల్లో టెస్టింగ్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలని ప్రధాని మోదీ అధికారులను ఆదేశించారు. వ్యాధిని త్వరగా గుర్తించేలా చర్యలు చేపట్టాలను అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

# అంబేద్కర్‌ని అందరమూ మర్చిపోయాం!



బాబా సాహెబ్ అంబేద్కర్ అంతిమ లక్ష్యం కుల నిర్మూలనే.. కొన్ని వర్గాలకు రిజర్వేషన్లు, ప్రత్యేక హక్కులు కల్పించడం కానే కాదు! పూలే శిష్యుడిగా ఆయన నిర్దేశించుకున్న లక్ష్యసాధనకు.. అవి మెట్ల లాంటివి మాత్రమే!! ఈ మాట నేడు దేశభక్త పౌరులందరూ గొంతెత్తి నినదించాల్సిన సమయం ఆసన్నమైనది. రిజర్వేషన్లు కొనసాగించాలా వద్దా అనే గొడవలో.. రిజర్వేషన్లలో వర్గీకరణ చేయాలా వద్దా అనే రగడలో.. సామాజిక విప్లవ మూర్తి అంబేద్కర్‌ని మనం పూర్తిగా మర్చిపోయాము. ఆ భారతరత్నం ఆవేదన ఏమిటో నేటి భారత జాతి పూర్తిగా మర్చిపోయిన దుస్థితి నేడు నెలకొన్నది! అంబేద్కర్ మహనీయుడి త్యాగమయ పోరాటాల ఫలితంగా దక్కిన ప్రయోజనాలను పోటీపడి చేజిక్కించుకోవడం పైనున్న ఆసక్తి, ఆయన అందించిన తాత్విక సైతాంతిక వారసత్వాన్ని నిలబెట్టాలనే విషయంలో లేకపోవడం.. నేటి కాలపు విషాదం! సాటి సోదరులని వంచించి, శ్రమ దోపిడి చేయడం కోసమే.. స్వార్థపర శక్తులు నిచ్చెన మెట్ల కుల వ్యవస్థను కృత్రిమంగా సృష్టించారని తన పరిశోధనలో నిగ్గు తేల్చిన అంబేద్కర్.. కుల నిర్మూలనే ఈ దేశం ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలకు పరిష్కారమని 1936 నాటికే నిర్ధారణకు వచ్చారు. ఆ దిశలో ఒక కార్యాచరణ ప్రణాళికగా.. ఆ యేడాదే “అన్నిహిలేషన్ ఆఫ్ క్యాస్ట్” పుస్తకాన్ని రాశాడాయన. కుల రహిత సమాజ నిర్మాణం జరగాలంటే.. కుల వివక్ష సృష్టించిన అసమానతల అవశేషాలు కూడా రూపుమాపాల్సిందేనని ఆయన గుర్తించాడు. “నేటి నుంచి కులం రద్దు!” అంటూ ఒక ఫర్మానా జారీ చేస్తే సరిపోదని.. గతకాలపు వివక్ష సృష్టించిన అంతరాలను సరిదిద్దడానికి నిర్దిష్ట చర్యలు చేపట్టాలని సంకల్పించాడు ఆయన. 1902లో ఛత్రపతి సాహు మహారాజ్ తన రాజ్యంలో అమలుపరిచిన రిజర్వేషన్ల వ్యవస్థ అప్పటికే ఒక దారిదీపంగా నిలబడి ఉన్నది. ఆ విధానానికే కొంత మెరుగులు దిద్ది అంబేద్కర్ రాజ్యాంగబద్ధత కల్పించాడు. నిమ్న వర్గానికి చెందిన అంబేద్కర్.. తన వర్గ ప్రయోజనాల కోసం ఆ ప్రతిపాదన పెట్టడం లేదని, అందులోని నవభారత నిర్మాణ ప్రాతిపదికను గుర్తించిన మిగతా రాజ్యాంగ సభ సభ్యులు సైతం సమ్మతించిన కారణంగానే రిజర్వేషన్ పాలసీ అమల్లోకి వచ్చింది. రిజర్వేషన్ల అండతో గత వివక్ష అవశేషాలను తొలగించి, సమాన అవకాశాల వ్యవస్థను సృష్టించి.. క్రమక్రమంగా కుల రహిత సమాజం వైపు దేశాన్ని నడిపించాలనేదే నాటి మహనీయుల సదాశయం! బ్రిటిష్ పాలకులు 1919లో నియమించిన సౌత్బరో కమిటీ.. అంటరానితనం ఎదుర్కొంటున్న వర్గాల వారిని “డిప్రెస్డ్ క్లాసెస్” అంటూ వ్యవహరించింది. భారత ప్రభుత్వ చట్టం, 1935.. “ షెడ్యూల్డ్ క్యాస్ట్స్” అనే కొత్త పదాన్ని వారికి ఆపాదించింది. 1936లో భారత ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల ఆర్డర్ రూపొందించబడింది. మొదటిసారిగా ఏయే ప్రాంతాలలోని ఏయే కులాలు షెడ్యూల్డు కులాలుగా పరిగణించబడతాయో స్పష్టీకరించారు. స్వతంత్ర భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 లోని షెడ్యూల్డ్ కులాల ఆర్డర్ 1950కి ఇది మాతృక అని చెప్పుకోవచ్చు. ఈ చరిత్ర ఏమి చెబుతున్నది? అందరూ కలిసి ఎదుర్కొన్న వివక్ష, తరతరాలుగా అందరి ఒంటిపై పుట్టుమచ్చలాగా మనువాదులచే రాయబడిన అంటరానితనం ఒకటే అయినప్పుడు.. ఆ షెడ్యూల్ హెూమోజెనస్ కాదని ఎవరైనా ఎలా అనగలరు? వర్గీకరణ ఉద్యమానికి నాయకత్వం వహించిన నాయకుడు .. వర్గీకరణ తీర్పు తదుపరి, ఢిల్లీలో ప్రధానమంత్రిని కలిసిన తర్వాత మాట్లాడుతూ.. సామాజిక అసమానతలు అగ్రకులాలు దళితుల మధ్యనే కాదు, వివిధ దళిత కులాల మధ్యన సైతం ఉన్నాయంటూ.. మనువాదులు నిత్యం పలికే మాటలను తన నోట ప్రకటించేశాడు. వర్గీకరణకు సమ్మతి తెలిపిన సుప్రీంకోర్టు న్యాయమూర్తులు సైతం వివిధ దళిత కులాల మధ్యన సామాజిక అసమానతలు ఉన్నాయని ఎక్కడా చెప్పలేదు. దళిత కులాలు సమాన స్థాయిలో లేవు కాబట్టి వర్గీకరణను అనుమతించవచ్చునని ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ తేల్చి చెప్పగా.. ఆయా దళిత కులాల ప్రజలు ఎదుర్కొన్న వివక్షలో హెచ్చుతగ్గులు ఉన్నాయి కాబట్టి వర్గీకరణ చేయవచ్చునని జస్టిస్ గవాయి అనుమతినిచ్చాడు. ఆర్థిక ప్రయోజనాలను అందించే ఏర్పాటులో భాగంగా వరుస క్రమం ఏర్పాటు చేసినంత మాత్రాన.. సమస్త పంచమ జాతి ఎదుర్కొన్న వంచన ఒకటి కాకుండా పోతుందా? బాధ ఒకటే అయినపుడు బాధితులు ఒకే వర్గం కాదని ఎలా అనగలం? వర్గీకరణ ఉన్నా లేకపోయినా దళిత ఐక్యత ముఖ్యమనే సోయి.. రిజర్వేషన్ల వ్యవస్థనే కబళించాలని చూస్తున్న మనువాదుల కుట్రలను ఐక్యంగా ఎదిరించాలనే కనీసపు బహుజన అవగాహన.. నేడు కొందరిలో లోపించడం బాధాకరం. దళితుల్లోనూ, బీసీ వర్గాల్లోనూ తరతమ భేదాల పాపం.. నిచ్చెన మెట్ల కుల వ్యవస్థను సృష్టించిన మనువాదులదేనన్న సత్యం వీరికి తెలియదా? ప్రపంచంలో ఎక్కడా లేని కులదొంతరల నిచ్చెన మెట్లను ఇక్కడ సృష్టించి, పై మెట్టు పైన తనను తాను ప్రతిష్టింపజేసుకుని.. దాని కింద ఒకరు, ఆ కింద మరొకరు అనే నికృష్టపు వ్యవస్థ.. ఈ దేశంలో వేల యేళ్లుగా సాగినందునే పీడితుల మధ్య సైతం తారతమ్యాలు ఏర్పడ్డాయన్నదే మనందరమూ గుర్తించాల్సిన అసలు సత్యం. మాదిగ వర్గానికి చెందిన తెలుగు రాష్ట్రాల ప్రజలు ఉమ్మడి కోటాతో కాస్త నష్టపోతే.. అదే మాదిగ వర్గానికి చెందిన ఉత్తర భారతపు చమార్లు ఉమ్మడి కోటాతో కొంత లబ్ధి పొందారన్నది కూడా సత్యమే కదా? అందుకే అక్కడి చమార్లు నేడు వర్గీకరణ వద్దంటున్నారు. ఇగ ఈ కొట్లాటకు అర్థమున్నదా? అంబేద్కర్ మహనీయుడి త్యాగమయ పోరాటాల ఫలితంగా దక్కిన ప్రయోజనాలను పోటీపడి చేజిక్కించుకోవడం పైనున్న ఆసక్తి, ఆయన అందించిన తాత్విక సైతాంతిక వారసత్వాన్ని నిలబెట్టాలనే విషయంలో లేకపోవడం.. నేటి కాలపు విషాదం!

# విశ్వవిద్యాలయాల పూర్వవైభవం సాధ్యమా!

తెలంగాణ రాష్ట్ర సాధనతో విద్య, ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయని భావించి ఆకాంక్షల సాధన కోసం ఎందరో విద్యార్థులు, నిరుద్యోగులు నెలల తరబడి ఉద్యమంలో తమ వంతు బాధ్యతగా చదువులను బహిష్కరించి ,విధులు పక్కనపెట్టి ప్రతిరోజూ రోడ్లపై నిరసనలు, ధర్నాలు తదితర కార్యక్రమాలు పాలుపంచుకున్నారు. రాష్ట్ర సాకారం అనంతరం గత కేసీఆర్ ప్రభుత్వం ‘బంగారు తెలంగాణ ఏర్పాటు’ పేరుతో నిరుద్యోగ విద్యార్థులను మాటలతో మభ్యపెట్టి, మోసం చేసి రాష్ట్ర విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయకుండా నిర్వీర్యం చేసి, అదే సమయంలో ప్రైవేట్ విశ్వవిద్యాలయాల ఏర్పాటుకు ‘బంగారు తివాచీ’ని పరచి, కోటి ఆశలతో నమ్మినవారిని నయవంచన చేసి పదేళ్లపాటు పబ్బం గడుపుకుంది. ఫలితంగా ఉచితంగా లభించే ఉన్నత విద్య అంగట్లో సరుకులా తయారై చదువుకునే పట్టాలు ‘కొనుక్కునే’ పరిస్థితి దాపురించింది. విద్యారంగం పదేళ్ల విధ్వంసం అనంతరం దీనికి విరుద్ధంగా ఉన్నత విద్యకు ఈ వార్షిక బడ్జెట్ కేటాయింపుల్లో ప్రస్తుత ప్రభుత్వ ‘ప్రోత్సాహకాలు’ ఆశాజనకంగానే ఉన్నాయి.. ‘ఇప్పటికిప్పుడే’ పూర్తిస్థాయిలో నిర్ణీత ఫలితాలను అందించలేకపోయినా.. అవి రాష్ట్ర విశ్వవిద్యాలయాల నిర్వీర్యానికి బదులుగా పూర్వవైభవానికి బాటలు వేస్తాయనడంలో సందేహం లేదు.

తెలంగాణ రాష్ట్రం, భారతదేశంలో ఒక కొత్త రాష్ట్రంగా అవతరించినప్పటి నుండి, ఉన్నత విద్యారంగంలో చాలా విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకుంటాయని అందరూ ఆశించారు. గడిచిన గత పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం జరిపిన విద్యారంగ విధ్వంసం వల్ల రాష్ట్ర విశ్వవిద్యాలయాలు కోలుకోలేక కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్నాయి. వాస్తవానికైతే ఇవి ప్రభుత్వ ఆధ్వ ర్యంలో నడిచే ఉన్నత విద్యాసంస్థలు. విద్యారంగానికి ఎంతో ప్రాముఖ్యతనిచ్చి పేద విద్యార్థులకు ఉచిత విద్యను సులభతరంగా అందించే విధంగా ఏర్పాటు చేయబడి సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటాయి, తక్కువ ఫీజులతో ఉన్నత విద్యను అందిస్తాయి. కానీ, దీనికి విరుద్ధంగా గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యం వల్ల వీటికి ప్రభుత్వ ప్రోత్సాహకాలు కరువై, నిధుల కేటాయింపు లేక, నిర్వహణ భారమై, అందునా బోధన, బోధనేతర ఉద్యోగాల ఖాళీల భర్తీ చేపట్టని క్రమంలో తక్కువ నిధులతో నడపబడుతూ.. విద్యా ప్రమాణాలు తగ్గిపోవడం అనేది ఓ పెద్ద సమస్యగా మారింది. దీనికి తోడుగా వైస్ చాన్సలర్లు, ఇతర సిబ్బంది పాల్పడిన అవినీతిపై ఆరోపణలతో, విచారణలతో అప్రదిష్టను సంతరింపజేసుకుని మసకబారిపోయి నిర్వీర్యమైపోయాయనేది నిర్వివాదాంశం. కరోనా విపత్తు ఆవహించిన విషమ కాలంలో ప్రైవేటు విశ్వవిద్యాలయాల ఏర్పాటు కోసం గత ప్రభుత్వం ఇచ్చిన ఆమోదం వల్ల ఇప్పటివరకు వాటి సంఖ్య 5 నుండి 10 వరకు క్రమేణా పెరుగుతూ పోయింది, ఈ దుష్పరిణామ క్రమాన్ని గమనిస్తే ప్రత్యక్షంగా గత ప్రభుత్వమే రాష్ట్ర విశ్వవిద్యాలయం ప్రాముఖ్యతను తగ్గించే విధంగా వ్యవహరించిందనేది ప్రస్ఫుటంగా గోచరిస్తూనే ఉంది. ప్రైవేటు విశ్వవిద్యాలయాల ఏర్పాటు వల్ల పలు ప్రయోజనాలు ఉంటాయి. విద్యార్థులకు అధునాతన సౌకర్యాలు, పరిశోధన అవకాశాలు, గ్లోబల్ స్టాండర్డ్స్‌కు అనుగుణమైన విద్య అందించగలవు. కానీ, ప్రైవేటు విశ్వ విద్యాలయాలు ఎక్కువ ఫీజులు వసూలు చేస్తాయి. ఇవి సామాన్య, మధ్య తరగతి ప్రజలకు అందే ఉన్నత విద్యను దూరం చేస్తాయి. ఈ విధంగా, రాష్ట్ర విశ్వవిద్యాలయాలు ప్రాముఖ్యత తగ్గుముఖం పట్టడం వల్ల విద్యారంగంలో అసమానతలు మరింత పెరగడానికి దారి తీస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ పరిస్థితిని పరిష్కరించడానికి తగిన నిధులు, సౌకర్యాలు, పరిశోధన అవకాశాలు అందజేయడం వలన వాటి ప్రాముఖ్యతను పెంచాలి. అలాగే, అదే సమయంలో ప్రైవేటు విశ్వవిద్యాలయాల నియంత్రణకు కఠినమైన నిబంధనలు అమలు చేయాలి. మొత్తానికి, నూతన తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు విశ్వవిద్యాలయాల ఏర్పాటు అనేది ఒక ప్రగతిశీల ఆలోచనలో భాగమే అయినప్పటికీ, అదే క్రమంలో రాష్ట్ర విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేయకుండా వాటి ప్రాముఖ్యతను కాపాడడం చాలా ముఖ్యమనేది గమనార్హమైన విషయం. 2022 సంవత్సరంలో ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం వల్ల వీటిలో (అనుమతి లభించని అయిదు విశ్వవిద్యాలయాల్లో) ప్రవేశాలు పొందిన దాదాపు 40వేల మంది విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మార్చింది. గుర్తింపు లేకుండా విద్యార్థులను చేర్చుకున్న యాజమాన్యాలపై చర్యలకు ఉపక్రమించకుండా వదిలేసి.. అధికారులు పరీక్షల నిర్వహణకై ఇబ్బందుల్లో చిక్కుకున్న విద్యార్థులకు తాత్కాలిక సర్దుబాటుతో వేరే సంస్థల తరఫున హాజరయ్యే వెసులుబాటు కల్పించా రు. వాటికి సంబంధించిన ఫైల్‌పై అనుమతి పొందిన విశ్వవిద్యాలయాల్లోనూ నిబంధనలకు పాతరేశారు. మూతబడ్డ ఇంజనీరింగ్ కళాశాలల్లో, సరైన భవనాలు లేకపోయినా, కేవలం లీజు భూముల్లో ప్రభుత్వ, అసైన్డ్ భూముల్లో వీటిని ప్రారంభించారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. వీటిపై ఉన్నత విద్యాశాఖ, ఉన్నత విద్యామండలి పర్యవేక్షణ లేకుండా ప్రత్యేక నిబంధనలు రూపొందించారు. విద్యార్థులు, సంఘాలు, తల్లిదండ్రుల డిమాండ్‌ను పెడచెవిన పెట్టి 5 ప్రైవేటు యూనివర్సిటీలు ఏర్పాటు చేసి ‘ఏళ్లు’ గడుస్తున్నా.. వాటిలో ‘ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు’ అమలు ప్రక్రియ అటకెక్కడం విడ్డూరం. విద్యారంగ పదేళ్ల విధ్వంసం అనంతరం దీనికి విరుద్ధంగా ఉన్నత విద్యకు ఈ వార్షిక బడ్జెట్ కేటాయింపుల్లో ప్రస్తుత ప్రభుత్వ ‘ప్రోత్సాహకాలు’ కొంతమేరకు ఆశాజనకమే. అయినా..’ ఇప్పటికిప్పుడే’ పూర్తిస్థాయిలో నిర్ణీత ఫలితాలు అందించలేకపోయినా.. అవి రాష్ట్ర విశ్వవిద్యాలయాల నిర్వీర్యానికి బదులుగా పూర్వవైభవానికి బాటలు వేస్తాయనడంలో సందేహం లేదు. అదే క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో రాష్ట్రంలో విద్యార్థుల్లో ఉపాధి కోసం నైపుణ్యాల అభివృద్ధికి ‘స్కిల్డ్ యూనివర్సిటీ’ ఏర్పాటుకై ఆఘమేఘాల మీద బడ్జెట్ కేటాయింపు, స్థలపరిశీలన, శంకుస్థాపన చేయడంతో పాటు.. అదనంగా డిజిటల్ యూనివర్సిటీ ఏర్పాటుకై కూడా ప్రకటన చేయడం ముదావహం. అలాగే ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాలలో నూతన రాష్ట్ర యూనివర్సిటీల ఏర్పాటుకు, ప్రణాళికల తయారీకి ఆదేశాలివ్వడం లాంటి అంశాలు భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యలో ‘కొత్తకోణం’లో ఉత్తమ ఫలితాలను ఇవ్వడానికి దోహదపడతాయి.

## పురుడు పోసుకుంటున్న అస్తిత్వ పోరాటం

ఓరుగల్లులో మళ్లీ అస్తిత్వ పోరాటం పురుడుపోసుకుంటోంది. అశాస్త్రీయంగా జరిగిన వరంగల్ పట్టణం విభజనపై పోరుగల్లులో సమాలోచనలు పోరాటం రూపం దాల్చుతున్నాయి. మేధావి వర్గంలో మొదలైన సంఘర్షణ సమాజ బహుళ్యంలోకి తీసుకెళ్లేందుకు.. ఉద్యమం లేవనెత్తేందుకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. చారిత్రక ఓరుగల్లు ట్రైసిటీని వరంగల్, హన్మకొండ జిల్లాలుగా విడగొట్టడాన్ని జనం జీర్ణించుకోలేకపోతున్నారు. పరిపాలన సౌలభ్యానికి కొత్త జిల్లాల ఏర్పాటు ఆవశ్యకతను గుర్తిస్తూనే.. అశాస్త్రీయంగా, అసంబద్ధంగా జరిగిన పునర్విభజనపై మొదట్నుంచి జనం నుంచి విమర్శలు వ్యక్తమవుతూనే వచ్చాయి. జిల్లాల పునర్విభజనకు ఖచ్చితమైన ప్రాతిపదికంటూ ఏదీ అవలభించకుండా.. తోచినట్లుగా ముక్కలు ముక్కలుగా చేసేశారు. అంతా రాజకీయ కోణమే రాజ్యమేలింది. నేతల రాజకీయ స్వార్థపూరిత సిఫార్సులతోనే విభజనలు జరిగిపోయాయి. భౌగోళిక స్వరూపాలు, ప్రజల అభిమతం, అభిప్రాయాలను ఏమాత్రం పట్టించుకోలేదన్నది ముమ్మాటికి వాస్తవం. ముఖ్యంగా వరంగల్, కరీంనగర్ జిల్లాలను ఇష్టారీతిన విభజించేశారు. వరంగల్ విషయంలో కేసీఆర్ చారిత్రక తప్పిదం చేశారని అన్ని వర్గాల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో వరంగల్, హన్మకొండ పట్టణాలను ఒకే జిల్లాగా ఉంచాలంటూ ఓ ఉద్యమం పురుడు పోసుకుంటుండటం హర్షించదగ్గ విషయం. ఓరుగల్లు ప్రజలెవరు కోరుకోని వరంగల్, హన్మకొండ జిల్లాల విభజన ఎందుకు చేసినట్టు..? నిజంగానే పరిపాలన పరమైన సౌలభ్యం కోసమే అయితే హైదరాబాద్‌కు లేని ఇబ్బంది వరంగల్ పట్టణానికే ఎందుకు వచ్చింది..? ప్రజలు, విద్యావంతులు, మేధావుల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చినా పని గట్టుకుని వరంగల్ పట్టణాన్ని రెండు జిల్లాలు ముక్కలు చేశారెందుకు..? ఎవరు అడగని డిమాండ్‌ను ఎందుకు అమలు చేసినట్టు..? ఇది రాజకీయ కుట్ర కాదా..? వరంగల్ అస్తిత్వాన్ని దెబ్బతీయడం కాదా..? వరంగల్‌ను ముక్కలు చేసి ఉద్యమాలను, ప్రశ్నించే గళాలను చిందర వందర చేసే దురుద్దేశం ఇందులో లేదా..? అన్న ప్రశ్నలకు సమాధానం చెప్పక్కర్లేదు అన్నట్లుగా నాటి సీఎం కేసీఆర్ మొండివైఖరితో ముందుకెళ్లారు. మళ్లీ వరంగల్, హన్మకొండ పట్టణాలను ఒక్క జిల్లాగానే ఉంచాలనే డిమాండ్ పురుడు పోసుకుంటోంది. ప్రశ్నించడం, ఎదురించడం, దిక్కరించడం ఓరుగల్లు జనంలో ఇమిడి ఉన్న స్వభావం. ప్రశ్నించడం, పోరాటం అన్నది ఓరుగల్లు జనాల్లో ఉండే దృక్పథం. వందల ఏళ్ల నాటి నుంచి నిరూపితమవుతూ వస్తున్న నిజం. కాకతీయులను ఎదురించిన సమ్మక్క సారలమ్మలు మొదలు.. తెలంగాణ ఉద్యమంలో నమస్తేకు బదులుగా జై తెలంగాణ అంటూ పలకరించుకుంటూ ఉద్యమ స్ఫూర్తిని ప్రకటించుకుంటూ ముందుకు సాగారు ఇక్కడి జనాలు.

# ఆదిభట్ల పురపాలక సంఘం అభివృద్దే ధ్యేయం





**పురపాలికలో మహిళా సంఘాలతో సమావేశం**

**ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి**

**ఆదిభట్ల, ఆగస్టు 20 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** ఆదిభట్ల పురపాలక సంఘం లో మంగళవారం మహిళా సంఘాలతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఆదిభట్ల పురపాలక సంఘం చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి మహిళా శక్తి పథకములో భాగంగా మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడానికి మహిళా శక్తి క్యాంటీన్, మహిళా శక్తి మీసేవ, మహిళా శక్తి ఈవెంట్ మేనేజ్మెంట్, మహిళా శక్తి క్యాటరింగ్ సర్వీస్, మహిళా శక్తి ఫుడ్ ప్రాసెసింగ్ సర్వీస్, కన్స్ట్రక్షన్ ఎక్విప్మెంట్ వంటి గ్రూప్ యూనిట్ లను ఏర్పాటు చేయడంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో ఆదిభట్ల పురపాలక సంఘం టిఎంసి శ్రీనిధి మేనేజర్, టిఎల్ఎఫ్ అధ్యక్షులు, ఆర్పీలు, మహిళలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# శాసనసభ న్యూస్ వార్త కథనానికి స్పందన





**పల్లె ప్రకృతి వనంలో నరికిన చెట్లను పరిశీలించిన ఏపిడి**

**డిఆర్డిఏ దేవరకొండ క్లస్టర్ ఏపీడి బాలకృష్ణ**

**పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించి ఎఫ్ఐఆర్ చేసి తదితర వివరాలను పిడి శేఖర్ రెడ్డికి పంపిన నివేదిక**

**చింతపల్లి, ఆగస్టు 20 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** చింతపల్లి మండలం మల్లారెడ్డి పల్లి గ్రామంలోని పల్లె ప్రకృతి వనంలో సోమవారం గుర్తు తెలియని దుండగులు చెట్లు నరికి తరలించిన విషయం ప్రజలకు విధితమే. ఈ నేపథ్యంలో సోమవారం "మల్లారెడ్డిపల్లి గ్రామం పల్లె ప్రకృతి వనంలో ఏపుగా ఎదిగిన చెట్లు నరికివేత" అనే శీర్షికతో వచ్చిన కథన సమాచారంతో అప్రమత్తమైన మండలఅధికారుల ఫిర్యాదును అందుకున్న నల్గొండ జిల్లా డిఆర్డిఏ దేవరకొండ క్లస్టర్ ఏపీడి బాలకృష్ణ మంగళవారం ఎంపీడీవో సుజాతతో కలిసి పల్లె ప్రకృతివనాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించారు. పల్లె ప్రకృతి వనంలో 3000 మొక్కలను సంరక్షించారని, వాటి గురించి ఎంపీఓ, ఏపీఓలను అడిగి తెలుసుకున్నారు. అందులో 85 ఏపుగా ఎదిగిన చెట్లను నరికి తరలించకపోయారని తేల్చేశారు. నరికిన చెట్ల విలువ 9,540 విలువ ఉంటుందని నిర్ధారించారు. పల్లె ప్రకృతి వనం మొదలుపెట్టిన నాటి నుండి ఇప్పటివరకు అయినటువంటి వ్యయం తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన సంఘటనపై వాటి వివరాలను సేకరించి, ఎఫ్ ఐ ఆర్ చేసి నివేదికను నల్గొండ డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డికి తెలియజేయడం జరిగిందన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పల్లె ప్రకృతి వనం లోని చెట్లను నరికి తరలించిన వారికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుజాత, ఎంపీ ఓ ప్రవీణ్ శ్రీధర్, ఏపీవో శౌరి రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ ఫకీర, పంచాయతీ సెక్రెటరీ ఓర్సు సత్యనారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటయ్య గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



శాసనసభ

www.shasanasabha.com
20 Aug 2024 - Page 5

మల్లారెడ్డిపల్లి గ్రామంలో పల్లె ప్రకృతివనంలో ఏపుగా ఎదిగిన చెట్లు నరికివేత

పోలీసులకు, జిల్లా అధికారులకు సమాచారం అందించిన పంచాయతీ కార్యదర్శి

ఉన్నతాధికారులు విచారణ చేసి చెట్లు నరికిన వారిని శిక్షించాలంటున్న గ్రామస్తులు

చింతపల్లి, ఆగస్టు 19 శాసనసభ న్యూస్ ప్రతినిధి: పచ్చదనంతో పాటు పర్యావరణ హితం కోసం గత ప్రభుత్వం ఏర్పాటుచేసిన బృహత్ పల్లె ప్రకృతి వనంపై దుండగుల కన్ను పడడంతో పచ్చని చెట్లు నేల పాలవుతున్నాయి. చింతపల్లి మండలం వివిధ గ్రామపంచాయతీలలో ప్రభుత్వ స్థలాలలో ఒక్కొక్క గ్రామ పంచాయతీకి సుమారు పది లక్షల రూపాయల వరకు వెచ్చించి 2000 చెట్లు నీలగిరి, కానుగ, అడవి తంగేడు, జామ, బొప్పాయి, దానిమ్మ, ఇతర పండ్ల మొక్కలునాటి పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేసింది. అయితే నేడువాటిపై రక్షణ లేకపోవడంతో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ చింతపల్లి మండల పరిధిలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో పల్లెప్రకృతి వనంలో ఏపుగా పెరిగిన సుమారు 65 పచ్చనిచెట్లను సోమవారం ఉదయం 9 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు నరికివేశారని గుర్తించారు. లక్షలాది రూపాయలు వెచ్చించి పెంచినటువంటి చెట్లను నరికి వేయడం ఎంతవరకు సమంజసమని ఆగ్రామానికి చెందిన కొందరు గ్రామపెద్దలు పంచాయతీ కార్యదర్శికి సమాచారం అందించారు. రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛదనం - పచ్చదనం, వన మహోత్సవం పేరిట కార్యక్రమంతో గ్రామాలలో ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయలతో పాటు ప్రతి ఇంటి ముందు చెట్లు నాటాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేస్తుంటే, మొక్కలను నాటాల్సింది పోయి మరోపక్క పెరిగిన చెట్లను నరకడం గుర్తుతెలియని దుండగులు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లుగా నరికి వేసిన చెట్లనుబట్టి తెలుస్తోంది. గ్రామంలో ఎవరి సహాయంతో ఇంత ధైర్యంగా గుట్టు చప్పుడు కాకుండా పల్లె ప్రకృతివనం చెట్లను నరికి తరలిస్తున్నారో అర్థం అవుతుందని, గ్రామపెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో గతంలో ఉన్నటువంటి రాజకీయ కక్షలతోనే కొందరు వ్యక్తులు ఈ వ్యవహారానికి పాల్పడినట్లు, ఈతతంగం చూస్తుంటే గ్రామాలలో రాజకీయ రగడ మొదలవుతున్నట్లు తెలిసిన ప్రాథమిక సమాచారం. ఏది ఏమైనా గ్రామపంచాయతీ కార్యదర్శికి కానీ, ఫారెస్ట్ అధికారులకు గాని, జిల్లా అధికారులకు గాని తెలియకుండా చెట్లను నరికి తరలించడం నేరం చేసినట్లేనని గ్రామ ప్రజలు, పంచాయతీ కార్యదర్శికి స్థానిక పోలీస్ స్టేషన్లో చెట్లను నరికిన దుండగలపై చట్టరీత్యాచర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ దృష్టికి, మండల అభివృద్ధి అధికారికి, ఏపీవో కు కూడా తీసుకువెళ్లనట్లు పంచాయతీ కార్యదర్శి పేర్కొన్నారు. సోమవారం పంచాయతీ కార్యదర్శి ఓ.సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చింతపల్లి ఎస్ఐ. యాదయ్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పంచాయతీ సెక్రెటరీ ఓర్సు సత్యనారాయణ వివరణ

గుర్తు తెలియని వ్యక్తులు పల్లె ప్రకృతి వనంలో సుమారు 65 ఏపుగా ఎదిగిన చెట్లను కొట్టి తరలించడం చాలా దారుణమైన చర్య అన్నారు. మానవాళి మనుగడ కోసం పచ్చదనంతో పాటు పర్యావరణం కోసం ప్రభుత్వం ఏర్పాటుచేసిన బృహత్ పల్లె ప్రకృతి వనమని, దుండగులు ఏం ఆశించి చేస్తున్నారో విచారణలో తెలుస్తుందన్నారు. ఏ సంక్షేమ పథకానికైనా విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవన్నారు. ఉన్నతఅధికారులు విచారించి చెట్లు నరికిన వారిపై చర్యలు తప్పవని పంచాయతీ సెక్రెటరీ సత్యనారాయణ తెలిపారు.

## భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లాకలెక్టర్లు, అధికారులతో

# మంత్రి పొంగులేటి శ్రీనివాసరావు వీడియో కాన్ఫరెన్స్

**రంగారెడ్డి కలెక్టరేట్ , ఆగస్టు 20 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపద్యంలో ప్రాణ ,ఆస్తి నష్టం జరగకుండా జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా అధికారులతో భారీ వర్షాలు, ధరణి,నూతన రెవెన్యూ చట్టంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు రానున్న 5 రోజులపాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని, అందువల్ల జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండడంతో పాటు, ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని ముఖ్యంగా ప్రజల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. వర్షాల పట్ల నిర్లక్ష్యంగా ఉండవద్దని, ఎక్కడైనా సమస్య ఉన్నట్లయితే వెంటనే పరిష్కరించాలని,లేని పక్షంలో రాష్ట్రస్థాయి అధికారుల దృష్టికి తీసుకురావాలని మంత్రి ఆదేశించారు. భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకొని పాఠశాల విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, స్థానిక పరిస్థితుల ఆధారంగా పాఠశాలలకు సెలవు ప్రకటించడం లేదా నడిపించడం చేయాలని అన్నారు. ప్రస్తుత రెవెన్యూ చట్టంలో మార్పులతో తీసుకురానున్న కొత్త రెవిన్యూ చట్టంపై ఈనెల 23 ,24 తేదీలలో జిల్లా స్థాయిలో వర్క్ షాప్ నిర్వహించి మేధావులు, సీనియర్ సిటిజన్ల అభిప్రాయాలను తీసుకొని రాష్ట్ర స్థాయికి పంపించాలని కోరారు. ధరణి సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని, జిల్లా కలెక్టర్లు పెండింగ్లో ఉన్న అన్ని ధరణి సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను వేగవంతం చేయాలని, గతంలో ఏవైనా డాక్యుమెంట్లు అప్లోడ్ చేయనట్లయితే ఇప్పుడు అప్లోడ్ చేసేందుకు అవకాశం ఉన్నందున అలాంటి వాటిని గుర్తించి అప్లోడ్ చేయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతి కుమారి మాట్లాడుతూ రానున్న 5 రోజుల పాటు భారీ వర్షాలు కురిసేందుకు ఆస్కారం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా సాగునీటి ట్యాంకులు, చెరువులు, కుంటల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని, వాగులు, వంకలు, కల్వర్టులు పొంగి ప్రవహిస్తున్న చోట ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేసి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని,అవసరమైతే ట్రాఫిక్ ను మళ్ళించాలని తెలిపారు. ఈ నెల 25 వరకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరిక జారీ చేసిందని అన్నారు. పరిస్థితులను బట్టి ఆయా జిల్లాలలో పాఠశాలలను మూసి వేయడం లేదా నడిపించడం చేయాలని అన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ఆదేశాల మేరకు రానున్న కొత్త రెవెన్యూ, చట్టంపై ఈ నెల 23 24 తేదీలలో వర్క్ షాప్ లు నిర్వహించాలని ఆదేశించారు .పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులు అన్నింటిని ఒక కొలిక్కి తీసుకురావాలని, ఎక్కడైనా సందేహాలు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపడతున్నట్లు తెలిపారు. జిల్లాలోని మున్సిపాలిటీల, గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రజలకు, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని, ఎక్కడ చిన్న సమస్య వచ్చిన పరిష్కరించేందుకు బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.పాఠశాలలకు సెలవు ప్రకటించడం జరిగిందన్నారు. ధరణి దరఖాస్తులను త్వరలోనే పరిష్కరిస్తామని, తమరి సూచన మేరకు ఆర్.ఓ.ఆర్ ముసాయిదా బిల్లు-2024 పై వర్క్ షాప్ నిర్వహిస్తామని మంత్రికి వివరించారు. ఈ సమావేశంలో పంచాయతీ అధికారి సురేష్ మోహన్, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి, రెవెన్యూ, ట్రాన్స్కో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ఉత్తమ ఎంపీడీవో గా అవార్డు అందుకున్న శ్రీకాంత్

బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ ఆధ్వర్యంలో సన్మానం.




**కల్వకుర్తి, ఆగస్టు 20 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్ ఎంపీడీవో శ్రీకాంత్ సన్మాన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆగస్టు 15జాతీయ దినోత్సవం పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు అందించడం జరిగింది. అవార్డుల ప్రధానోత్సవం లో భాగంగా తలకొండపల్లి మండలంలో ఎంపీడీవోగా ఉత్తమ విధులు నిర్వహిస్తున్న శ్రీకాంత్ కు ఉత్తమ అవార్డు పొందడంతో తలకొండపల్లి మండలానికి పేరు తీసుకొచ్చినటువంటి శుభ సందర్భం,మండల ప్రజలు, అధికారులు, సంతోషం వ్యక్తం చేశారు, సేవలు విస్తృతం చేసి మండలాన్ని మరింత అభివృద్ధి చేయాలి ఎంపీడీవో శ్రీకాంత్ ను ప్రజలుకోరడం జరిగింది. అవార్డు వివరించిన సందర్భంగా శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రాఘవ, ఏ ఇ విద్యాసాగర్, రాధా కృష్ణ,శివ, గార్లు అధికారులు, నాయకులు గణేష్ ముదిరాజ్, రాము, నందిష్,మహేష్,రాజశేఖర్, ఉదయ్, శ్రీనివాస్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్‌లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తెల్లమల్ల జగన్



**కల్వకుర్తి ఆగస్టు 20 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** ఆమనగల్ పట్టణ కేంద్రంలో భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు యాట నర్సింహ్మా, మాజీ జడ్పిటిసి శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ సేవకు జీవితాన్ని ధారపోసి భరతమాత ఒడిలో తుదిశ్వాస వదిలిన దివంగత ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ అని వారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్య, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బిచ్య నాయక్, ఖలీల్, ధనుంజయ, మైనార్టీ నాయకులు అబ్దుల్ ఖాదర్, బాబా, సురేష్, అలీం, సురేష్, శేఖర్ గౌడ్, శ్రీకాంత్, ఫరీద్, నాజర్, ఫిరోజ్, కాలే మల్లయ్య, యాదయ్య, విజయ్ నాయక్, మహేష్, మల్లేష్, రఫీ, హరీలాల్, చంద్రు, వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, అలీ, పాల్గోన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీని కాంగ్రెస్ తప్పక నెరవేరుస్తుంది

ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 20 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉద్యమకారుల ఫోరమ్ అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి అద్వర్యంలో ఉద్యమకారులు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రంగారెడ్డిని కలిసి వినతి పత్రం అందచేశారు . ఇచ్చిన హామీని త్వరగా అమలు చేసి ఉద్యమకారులని ఆదుకోవాలని విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పదించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ మీకు అండగా నేను ఉన్నాను ధైరంగా ఉండండి . ఉద్యమకారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. తనను కలిసిన యాదిరెడ్డిని ప్రేమతో పలకరించి నీకష్టం వృధాకాదన్నారు .ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బోసుపల్లి వీరేశం, జిల్లా మహిళా అధ్యక్షురాలు శామల , మున్సిపాలిటీ అధ్యక్షుడు నక్క జంగయ్య ఇతర ఉద్యమకారులు పాల్గొన్నారు .

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ శ్రీనివాస్ నాయక్ జన్మదిన వేడుకలు

**జన్మదిన వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్**



**మంచాల, ఆగస్టు 20 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** మంచాల మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మంచాల మండల నాయకుడు వైయస్సార్ వీర అభిమాని నేనవాత్ శ్రీనివాస్ నాయక్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేయించి శ్రీనివాస్ నాయక్ ను శాలువతో ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాస్ నాయక్ రాజకీయంగా ఎదగాలని రాబోయే రోజుల్లో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో ఘనంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు మారగోని కాటం రాజు గౌడ్, సపవట్ సీతారాం నాయక్, కిసాన్ నాయక్, సపవట్ సన్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండుగగా సూర్యగిరి ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాలు





**బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 20 శాసనసభ న్యూస్ ప్రతినిధి:** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాల గ్రామంలోని సూర్యగిరి ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాలలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ సూర్యగిరి ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ఈ తెలంగాణ ప్రజలందరిపై ఉండాలని అన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులందరూ కలిసి బండి సంజయ్ ను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ ను, రాష్ట్ర అధికార ప్రతినిధి తుళ్ల వీరేందర్ గౌడ్ ను ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం బోనాల ఘటాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ రావిరాల గ్రామ ప్రజలకు సూర్యగిరి ఎల్లమ్మ తల్లి బోనాల శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు మహేశ్వరం నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ కాంటెకర్ మధుమోహన్, మున్సిపాలిటీ కౌన్సిలర్లు శివకుమార్ గౌడ్, బరిగల రాజు గౌడ్, మహేందర్ ముదిరాజ్, బోధ యాదగిరి రెడ్డి, జైరాజ్, జపాల సుధాకర్, రాజమౌని రాజు ముదిరాజ్, శివయ్య గౌడ్, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, కాటం భాస్కర్ గౌడ్, బీజేవైఎం అధ్యక్షులు బరిగల రాకేష్ గౌడ్, కొంతం జంగారెడ్డి, రవి నాయక్, బిజెపి, బీజేవైఎం నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కరీంనగర్ పార్లమెంట్ ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే నా లక్ష్యం..!

**ఆ కసితోనే కష్టపడి పనిచేస్తున్నా..**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

**కరీంనగర్ :** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఉన్నా. నన్ను గెలిపించి ఈ స్థాయికి తీసుకొచ్చిన కరీంనగర్ పార్లమెంట్ ప్రజలకు పూర్తి స్తాయిలో మేలు చేయడమే నా లక్ష్యం. అందుకోసం నేను కసితో పనిచేస్తున్నా. మీ శాఖ తరపున కేంద్రం నుండి కరీంనగర్ కు ఏ ప్రాజెక్టు తీసుకురావచ్చు. ఏం చేస్తే ప్రజలకు మేలు జరుగుతుందనే అంశాలపై కచ్చితంగా ప్రతిపాదనలు రూపొందించండి. కేంద్రంలోని ఆయా శాఖల మంత్రులతో మాట్లాడి తీసుకొచ్చే బాధ్యత నాది. దయచేసి మీరంతా సహకరించండి. కరీంనగర్ జిల్లాలోని వివిధ శాఖాధిపతులతో జరిగిన ఇంటరాక్షన్ సమావేశంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన వ్యాఖ్యలివి. కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి బండి సంజయ్ కరీంనగర్ కలెక్టరేట్ కు విచ్చేశారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిసహా పలువురు అధికారులు బండి సంజయ్ కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వివిధ శాఖధిపతులతో ఏర్పాటు చేసిన ఇంటరాక్షన్ సమావేశానికి బండి సంజయ్ హాజరయ్యారు. శాఖల వారీగా కేంద్ర ప్రభుత్వ అందిస్తున్న భాగస్వామ్యం, నిధులు వివరాలతోపాటు కేంద్ర పథకాల అమలు తీరుపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమలు, స్మార్ట్ సిటీ వ్యవసాయం, పౌర సరఫరాలు మహిళ, శిశు సంక్షేమం వైద్య, ఆరోగ్యం గ్రామీణ నీటి సరఫరా తదితర విభాగాల్లో కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్, రూరల్, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పీఎం-కిసాన్, ప్రధానమంత్రి ఉజ్వల యోజన, జీఎం-జీకేఏవై, పోషణ్ అభియాన్, ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన పథకల అములు పైన సమీక్షా సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలను మంత్రికి తెలియజేయగా, ఆయా శాఖల జిల్లాస్థాయి అధికారులు గణాంకాలతో సహా వాటి ప్రగతిని వివరించారు. ముఖ్యంగా పీఎం స్వనిధి, నేషనల్ హెల్త్ మిషన్, స్మార్ట్ సిటీ, పోషణ్ అభియాన్, మధ్యాహ్నం భోజనం, పౌరసరఫరాలు, ఆయిల్ ఫాం, రోడ్ల నిర్మాణంపై పురోగతి వివరాలను కేంద్ర మంత్రి అధికారులను వివరించారు. ఆయా పథకాలు, అభివృద్ధి పనుల అమలులో ఎదురవుతున్న ఇబ్బందులు, కేంద్రం నుండి అందాల్సిన సహకారంపైనా అధికారులనుండి వివరాలు తెలుసుకున్నారు. పామాయిల్ తోటల పెంపకానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తోందని, రైతులకు కనీస మద్దతు ధర రూ.12 వేలు ఇస్తోందని, అయినప్పటికీ రైతులు ఆశించిన స్థాయిలో ముందుకు రావడం లేదన్నారు. కనీస మద్దతు ధరను రూ.15 వేలుగా పెంచాలని రైతులు కోరుతున్న విషయాన్ని మంత్రికి వివరించారు. పంచాయతీల్లో బిల్లులు ఆగిపోవడానికి కారణాలేమిటని మంత్రి ఆరా తీశారు. కేంద్రం నుండి నిధుల విడుదలలో జాప్యముందా? రాష్ట్ర ప్రభుత్వం నిధులిస్తుందా? అని అడిగిన ప్రశ్నకు 'కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్దిక సంఘం నిధులను క్రమం తప్పకుండా ఇస్తోంది.

అయితే రాష్ట్ర ప్రభుత్వమే గత రెండున్నరేళ్ల నుండి నిధులు మంజూరు చేయకపోవడంతో బిల్లులు ఆగిపోయాయి"అని అధికారులు బదులిచ్చారు. కరీంనగర్ జిల్లాలో ఎంఎస్ఎంఈ



ఎక్స్ టెన్సన్ కౌంటర్ ను ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత ప్రజలకు మేలు జరుగుతుందని అధికారులు సూచించడంతో ఆ దిశగా తప్పకుండా క్రుషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. కరీంనగర్ లో కేంద్ర నిధులతో సీఐటీడీ భవనాన్ని ఏర్పాటు చేశామని, అయితే రూ.6 కోట్ల విలువైన మిషన్ ను ఇంకా ఏర్పాటు చేయలేదని అధికారులు చెప్పడంతో 'కష్టపడి కేంద్రాన్ని ఒప్పించి యువతకు శిక్షణ ఇప్పించేందుకు సీఐటీడీ భవనాన్ని ఏర్పాటు చేసుకున్నం. మిషన్ లేకపోతే ఎలా? ఏ ఇన్నాళ్లు ఆ విషయం ఎందుకు చెప్పలేదు. ఇకపై శాఖల వారీగా ఏ ఇబ్బంది ఉన్నా నా ద్రుష్టికి తీసుకురండి. అని పేర్కొన్నారు.

వివిధ శాఖాధికారులను కలిసేందుకు ఈరోజు ఇంటరాక్షన్ సమావేశం నిర్వహించాం. డైనమిక్ కలెక్టర్ ఉన్నారు. అధికారులు కూడా ఉత్సాహంగా పనిచేస్తున్నారు. అందరి సహకారంతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివ్రుద్ది చేయాలన్నదే మా లక్ష్యం. అందులో భాగంగా శాఖల వారీగా ప్రణాళికలు అందించాలని కోరాం. వచ్చేసారి శాఖల వారీగా సమీక్ష జరుపుతున్నా.

పీఎం స్వనిధి లబ్దిదారులను ఏ ప్రాతిపదికన ఎంపిక చేస్తున్నారని మంత్రి అడగడడంతో వీధి వ్యాపారులుగా తమ వద్ద రిజిస్టర్డ్ చేసుకున్న వాళ్లను ఎంపిక చేస్తున్నామని అధికారి తెలిపారు. రాజకీయ ఒత్తిళ్లవల్ల మొన్నటి వరకు అర్హులైన వారికి కేంద్ర పథకాలు అందడం లేదు. ఇకపై అలా జరగడానికి వీల్లేదు. నేను అవినీతిని ప్రోత్సహించను. అర్హులకు మాత్రమే కేంద్ర పథకాలు అందాలన్నదే ప్రధాని మోదీ లక్ష్యం. నేను కూడా నిబంధనలకు విరుద్ధంగా, అనర్హులకు కేంద్ర పథకాలు ఇవ్వాలని అడగబోను. మీరు కూడా వాటిని ప్రోత్సహించొద్దు. అర్హులకు మాత్రమే పథకాలు అందేలా చూడాల్సిందే"అని స్పష్టం చేశారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారులకు రెండు కళ్లులాంటివి. రాష్ట్ర ప్రథకాలే కాదు.. కేంద్ర పథకాల అమలుపైనా ప్రదానంగా ఫోకస్ పెట్టండి. అప్పుడే రాష్ట్రం సమగ్రాభివ్రుద్ధి జరుగుతుంది. ముఖ్యంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివ్రుద్ధి చేయాలనే కసితో పనిచేస్తున్నా. మీ మీ శాఖల తరపున ఏం చేస్తే ప్రజలకు మేలు జరుగుతుంది? ఏ ప్రాజెక్టు తీసుకొస్తే అభివ్రుద్ధి జరుగుతుందనే వివరాలపై ప్రణాళికలు రూపొందించండి. వాటిని కేంద్రంలోని ఆయా శాఖల మంత్రుల ద్రుష్టికి తీసుకెళ్లి నిధులు తీసుకొస్తా. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివ్రుద్ధి చేసి చూపిస్తా. దయచేసి మీరంతా పూర్తిగా సహకరించాలని కోరుతున్నా.అని పేర్కొన్నారు.

కరీంనగర్ నుండి హసన్ పర్తి వరకు కొత్త రైల్వే లేన్ ఏర్పాటు కోసం ప్రయత్నిస్తున్నట్లు బండి సంజయ్ తెలిపారు. ఇప్పటికే సర్వే కూడా పూర్తయ్యిందన్నారు. అట్లాగే ప్రసాద్ పథకం లో వేములవాడ, కొండగట్టు దేవాలయలను చేర్చడానికి అన్ని చర్యలు తీసుకొంటామని అన్నారు. కరీంనగర్ నుండి జగిత్యా ల వరకు రోడ్డు విస్తరణ పనులను త్వరగా ప్రారంభించాలని కోరారు. తీగలగుట్టపల్లి ఆర్వోబీ పనుల్లో జాప్యం జరుగుతుందని, దీనివల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతోందని పేర్కొన్న మంత్రి త్వరితగతిన పనులయ్యేలా చూడాలని ఆదేశించారు. గత ప్రభుత్వం కేంద్రానికి సహకరించలేదని, ప్రతిపక్ష పార్టీల ఎంపీలతో అధికారులు మాట్లాడే పరిస్థితి కూడా లేదన్నారు. ఇప్పుడు పరిస్థితి మారిందని, అందరం కలిసికట్టుగా పనిచేసి కరీంనగర్ పార్లమెంట్ ను అభివ్రుద్ధి చేసుకుందామన్నారు. కేంద్రం తెలంగాణకు ఇచ్చిన సీఆర్ఐఎఫ్ నిధుల్లో అత్యధికంగా కరీంనగర్ పార్లమెంట్ కే తీసుకొచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.

ప్రసంగం చివర్లో కేంద్ర మంత్రి మాట్లాడుతూ నావల్ల మీకు ఏ ఇబ్బంది రానివ్వను. కేంద్ర పథకాలను పూర్తిస్థాయిలో అర్హులకే అందించేలా చూడండి. ఈ విషయంలో మీకు ఏ ఇబ్బంది వచ్చినా మీకు అండగా ఉంటా. మీపై ఒత్తిళ్లు రాకుండా నేను కాపాడుకుంటా. దయచేసి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని సమగ్రాభివ్రుద్ధి చేసేందుకు పూర్తిగా సహకరించండి. జిల్లా అబివ్రుద్ధి కోసం కేంద్రం నుండి అధిక నిధులు తీసుకొచ్చేందకు ప్రయత్నిస్తా అని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా పేద ప్రజల కోసం అనేక సం క్షేమ పథ కాలను అమలు చేస్తోందన్నారు. వీటిపై చాలా మందికి అవగాహన లేకపోవడంతో లబ్ధి చేకూరడం లేదని అన్నారు.ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు, వాటి ఉపయోగాలు, ఎవరు వీటికి అర్హులు అనే పూర్తి సమాచారాన్ని అట్టడుగు స్థాయి వర్గాల ప్రజలకు వివరించి, వారు లబ్ధి పొందేవిధంగా చూడాలి అన్నారు ఇప్పటికే లబ్ధి పొందిన వారి నుంచి కొన్ని సూచనలు, సలహాలు సేకరిం చడంతోపాటు ఈ సంక్షేమ పథకాల గురించి ప్రజలు ఏమనుకుంటున్నారో అడిగి తెలు సుకోవాలన్నారు. అర్హత ఉన్న ఏ ఒక్కరూ ప్రభుత్వ పథకాల లబ్ధి పొందకుండా మిగిలిపోకూడదనే గొప్ప లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుంది అని అన్నారు .

కార్యక్రమంలో ప్రజలను పెద్ద ఎత్తున భాగ స్వామ్యం చేయాలన్నారు. పథకాల అవగాహనా కోసం సంబంధిత అధికారులు ప్రత్యేకంగా ఒక అధికారిని నియమించుకోవాలి అని సూచించారు. జిల్లా ప్రగతి లో అనేక అవార్డు లు వచ్చాయి అని ఈ అవార్డ్స్ అధికారుల కృషి వాళ్ళ నే సాధ్యం ఐయ్యింది అని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అములుకు యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలి అని, పథకాల అమలు లో ప్రభుత్వ మార్గ దర్శకాలు తప్పకుండ పాటించాలని అన్నారు.ప్రసాద్ పథకం లో వేములవాడ, కొండగట్టు దేవాలయలను చేర్చడానికి అన్ని చర్యలు తీసుకొంటామని అన్నారు. తాను అధికారులకు సంపూర్ణ సహకారం అందిస్తానని అధికారులు కుడా కష్టించి పని చేసి ఉమ్మడి జిల్లా కు మంచి పేరు తేవాలి అని సూచించారు. జిల్లా కు అధిక నిధులు కేటాయించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు

## దేశం కోసం ప్రాణాన్ని త్యాగం చేసిన గోప్ప నాయకుడు రాజీవ్

**మహిళా సాధికారత కోసం రాజీవ్ గాంధీ కృషి**

**మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి**



**జగిత్యాల :** దేశం కోసం ప్రాణాన్ని త్యాగం చేసిన గోప్ప నాయకుడు రాజీవ్ గాంధీ ఆని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి -లక్ష్మణ్ ఆన్నారు..దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ మహిళా సాధికారత కోసం కృషి చేశారని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు.మంగళవారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 79వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఇందిరా గాంధీ భవన్ లో జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళలర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి -లక్ష్మణ్ హాజరై మాట్లాడుతూ దేశం డిజిటల్ రంగంలో నేడు ముందుకు పోతుందంటే ఆనాడు రాజీవ్ గాంధీ కమ్యూనికేషన్ రంగాన్ని పరిచయం చేసి అభివృద్ధి చేయడమే కారణమన్నారు..దేశాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం వాణిజ్య వ్యాపార రంగాలలో అభివృద్ధి చేసి ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకొచ్చారని తెలిపారు.భారతదేశానికి ప్రధానిగా ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి, బడుగు బలహీన వర్గాలకు రాజీవ్ పెద్ద పీట వేయడం జరిగిందన్నారు. కంప్యూటర్లు,సెల్ ఫోన్లు, టెలికాం,ఐటీ రంగాల్లో భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నేత,దేశం కోసం ప్రాణాన్ని త్యాగం చేసిన గోప్ప నాయకుడు రాజీవ్ ఆని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలన్నారు.మన దేశంలోని మహిళల బలోపేతానికి ఆయన ఎల్లవేళలా కృషి చేశారని, పంచాయతీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని ఆయన కృషి చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం , దేశాయి, పీసీసీ నాయకులు బండ శంకర్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొత్త మోహన్ ,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి, మాజీ సర్పంచి తాటిపర్తి శోభారాణి,పిప్పరి అనిత , కౌన్సిలర్లు దుర్గయ్య, కాంగ్రెస్ నాయకులు బొల్లి శేఖర్, ద్యావర శ్రీనివాస్, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## మహిళ డిగ్రీ కళాశాలలో మస్కిటో డే



**జగిత్యాల :** :ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఆగస్టు 20 మస్కిటో డే ను పురస్కరించుకొని విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మలేరియా వ్యాప్తిలో ఆడ అనాఫిలిస్ దోమ ప్రమేయంను 1897 లో సర్ రోనాల్డ్ రాస్ కనుగొన్న ఆగస్టు 20వ తారీకును పురస్కరించుకొని మస్కిటోడే ను ప్రతిఏటా నిర్వహించడం జరుగుతుందని ఎన్ సంగీత రాణి జంతు శాస్త్ర అధ్యాపకురాలు స్వాగత వచనాలు అందించారు. జంతుశాస్త్ర విభాగ అధిపతి అయిన కుమారి జి నీరజ మాట్లాడుతూ దోమలు మలేరియా, చికెన్ గునియా, డెంగ్యూ లాంటి అనేక ప్రమాదకర వ్యాధులకు వాహకాలుగా ఎలా పని చేస్తాయో, మానవుల రక్తాన్ని ఆహారంగా స్వీకరించే క్రమంలో వాటి లాలాజలంలో ఉన్న అనేక వ్యాధికారక పరాన్నజీవుల దశలను మానవుడి రక్తంలోకి చేరవేయడం ద్వారా అనేక వ్యాధులకు ఎలా కారణం అవుతున్నాయో వివరించారు.తదుపరి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కల్వకుంట్ల రామకృష్ణ ప్రసంగిస్తూ పరిసరాల పరిశుభ్రత లోపించడం, నీరు నిల్వ ఉండడం వల్ల వ్యాధులు ప్రబలుతున్నాయని, వీటిని నివారించడానికి వ్యక్తిగత సామాజిక పరిశుభ్రత తో పాటు వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండగలమని వివరించారు. ఈ కార్యక్రమంలో చంద్రయ్య, ప్రమోద్ కుమార్,వర ప్రసాద్, వాసవి,రామచంద్రన్, సుజాత, మల్లికార్జున్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాఖీల ఎఫెక్ట్ కిక్కిరిసిన జగిత్యాల జిల్లా బస్ స్టాండ్ లు

**ప్రయాణికులతో కలసిపోయిన జగిత్యాల, కోరుట్ల డిఎం. సునీత, మనోహార్**



**జగిత్యాల :** జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల ఆర్టీసీ బస్ స్టాండ్ లలో పబ్లిక్ కిక్కిరిసిపోయారు. రాఖీ పండుగ సందర్భంగా అడబిడ్డలు బస్ స్టాండ్ లలో సందడి చేశారు. ఎటు చూసినా ఏ బస్ వచ్చిన బస్ లకు క్యూ లైన్ కట్టారు.జగిత్యాల, కోరుట్ల డిపో మేనేజర్లు సునీత, మనోహార్ లు స్థానిక పోలీసుల సహాయంతో బస్ స్టాండ్ లోనే ఉండి ప్రయాణికులతో కలిసిపోయి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సిబ్బందికి సలహాలు సూచనలు చేశారు. ఏ ఒక్కరికి ఇబ్బంది లేకుండా బస్సులు రాకపోకలు సమయ పాలన పాటించి ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు చేరే విదంగా కండక్టర్లను డ్రైవర్లను ఉరుకులు పరుగులు పట్టించారు. రాఖీ పండుగ సందర్భంగా సిబ్బంది, డ్రైవర్లు కండక్టర్లు సంయానాం పాటించి ప్రయాణికులు తమ బాధ్యతగా భాగస్వాములు కావాలని డిపో మేనేజర్లు సునీత, మనోహార్ సిబ్బందికి విజ్ఞప్తి చేశారు.


## సిద్దిపేట జిల్లా కేంద్రంలో పొలిటికల్ హీట్

**సిద్దిపేట :** సిద్దిపేటలో రాజకీయాలు వేడేక్కాయి. బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలు పోటా పోటీగా సమావేశాలకు సన్నద్ధం అవుతున్నాయి. గత కొన్ని రోజుల నుండి ఇరు పార్టీల మధ్య రుణమాఫీ వార్ నడుస్తున్న విషయం తెలిసిదే. ఈ నేపధ్యంలో కాంగ్రెస్ నేత మైనంపల్లి హనుమంతరావు సిద్దిపేట కు చేరుకున్నారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా పొన్నాల నుండి పాత బస్టాండ్ వరకు కాంగ్రెస్ బైక్ ర్యాలీలో పాల్గోన్నారు. మరోవైపు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రుణమాఫీ పై బిఅరెస్ ఇంటర్నల్ సమావేశం జరిగింది.

# బిజినెస్

# వెలుగులోకి నయా యూపీఐ స్కామ్

భారతదేశంలో నోట్ల రద్దు తర్వాత తీసుకొచ్చిన యూపీఐ పేమెంట్ సేవలు అనతి కాలంలో ప్రజాదరణను పొందాయి. యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ క్యూఆర్ కోడ్, యూపీఐ ఐడీ సిస్టమ్‌తో ఆన్‌లైన్ చెల్లింపులను చేసే అవకాశం ఉండడం వల్ల ఎక్కువ మంది ఈ చెల్లింపును ఇష్టపడుతున్నారు. అయితే మంచి ఉన్న చోటే చెడు ఉన్నట్లే యూపీఐ సేవల్లోని లొసుగులను ఉపయోగించుకుని కొంతమంది అకౌంట్స్‌లోని డబ్బు తస్కరిస్తున్నారు. ముఖ్యంగా స్కామర్‌లు ఆటో పే రిక్వెస్ట్ ద్వారా యూపీఐ యూజర్ల నుంచి సొమ్మును కాజేస్తున్నారు. ఈ రిక్వెస్ట్‌లను ఏమరుపాటుగా ఆమోదిస్తే మీ ఖాతాలోని సొమ్ము మాయం అవుతుంది. యూపీఐ కలెక్ట్ మనీ ఫ్రాడ్‌గా పేర్కొంటున్న ఈ తాజా యూపీఐ స్కామ్ గురించి వివరాలను తెలుసుకుందాం. యూపీఐ కలెక్ట్ మనీ స్కామ్ ఒక సాధారణ సూత్రం ఆధారంగా పనిచేస్తుంది. గతంలో యూపీఐ రిక్వెస్ట్ ద్వారా సొమ్ము కాజేసే కేటుగాళ్లు ఇప్పుడు పేటీఎం, నెట్‌ఫ్లిక్స్ సబ్‌స్క్రిప్షన్ పేరుతో దోచేస్తున్నారు. ముఖ్యంగా పే రిక్వెస్ట్ పేటీఎం, నెట్‌ఫ్లిక్స్ వంటి సంస్థలే నోటిఫికేషన్ పంపాయనుకునేలా ఆటో పే రిక్వెస్ట్‌ను పంపుతున్నారు. అయితే ఏది నిజమైన రిక్వెస్ట్, ఏది మోసపూరిత రిక్వెస్ట్ అనేది తెలియక వినియోగదారులు మోసానికి గురవుతున్నారు. పొరపాటున మీరు ఈ అభ్యర్థనను మీ సొంత నెట్‌ఫ్లిక్స్ సబ్‌స్క్రిప్షన్ అని భావించి ఆమోదిస్తే మీ ఖాతా నుంచి సొమ్ము ఖాళీ అవుతుంది. ఈ నేపథ్యంలో ప్రజలు యూపీఐ ఐడీలను మెరుగ్గా వినియోగించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. యూపీఐ ఐడీలు ఎక్కడా డిస్‌ప్లే కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. యూపీఐ ఐడీలు సాధారణంగా యూపీఐ ప్రొవైడర్ పొడిగింపుతో ఫోన్ నంబర్ చివరన ఏ యూపీఐ ప్రొవైడర్ ఐడీతో వస్తాయి. ఇలా సింపుల్‌గా కనుగొనేలా యూపీఐ ఐడీలు ఉండడం వల్ల స్కామర్లు ఈజీగా ప్రజలను మోసగించడానికి ప్రయత్నిస్తున్నారని నిపుణులు చెబుతున్నారు. అలాగే షాపింగ్, రెస్టారెంట్లు, మాల్స్, పార్కింగ్ ప్లేస్‌ల వంటి ప్రాంతాల్లో యూపీఐ ఐడీలను కూడా సులభంగా తెలుసుకోవచ్చు. ఈ యూపీఐ ఐడీలు తెలుసుకున్న స్కామర్లు ఆటో పే రిక్వెస్ట్ ద్వారా డబ్బును తస్కరించడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో యూపీఐ వినియోగదారులు చాలా జాగ్రత్త పడాలని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా ఆటో పే రిక్వెస్ట్‌లను యాక్సెప్ట్ చేయకుండా ఒకటికి రెండుసార్లు తనిఖీ చేసుకోవాలని కోరుతున్నారు.




## క్రెడిట్ కార్డుపై రుణం తీసుకుంటున్నారా?




వడ్డీ రేటు.. క్రెడిట్ కార్డుపై రుణాలు తీసుకునే సమయంలో వడ్డీ రేటును ప్రాథమికంగా తనిఖీ చేసుకోవాలి. సాధారణంగా ఈ వడ్డీ రేట్లు పర్సనల్ లోన్లకు వర్తించే విధంగానే ఉంటాయి. అయితే ఒక్కో బ్యాంకులో ఒక్కో రకమైన వడ్డీ రేటు ఉంటుంది. వీటిని సరిచూసుకొని, తక్కువ వడ్డీ అవకాశాలున్న కార్డులపైనే లోన్లు తీసుకోవాలి. ప్రాసెసింగ్ ఫీజులు.. క్రెడిట్ కార్డుపై రుణాలకు బ్యాంకులు ప్రాసెసింగ్ చార్జీలు వసూలు చేస్తాయి. ఇవి ఎంత అనేది ఆ బ్యాంకును బట్టి ఆధారపడి ఉంటుంది. ఒక్కో బ్యాంకుకు ఒక్కో రకంగా ఉంటాయి. సాధారణంగా పర్సనల్ లోన్లపై ఈ చార్జీలు ఒకశాతం నుంచి ఐదు శాతం మధ్య ఉంటాయి. కాలపరిమితి.. ఈ క్రెడిట్ కార్డు రుణాలు వినియోగదారులకు ఫ్లెక్సిబులిటీని అందిస్తాయి. మీకు నచ్చిన విధంగా రుణం తిరిగి చెల్లించే కాలపరిమితిని ఎంచుకోవచ్చు. కనీసం ఆరు నెలల నుంచి 24 నెలలు, 36 నెలల వరకూ కాలపరిమితిని అందిస్తాయి. మీ వెసులుబాటును బట్టి, ఈఎంఐ ఆప్షన్ ఎంచుకోవచ్చు. ప్రీ పేమెంట్.. ఈ రుణాలకు ఉన్న వెసులుబాటు ఏంటంటే వీటిని ముందస్తుగానే క్లోజ్ చేసేందుకు అవకాశం ఉంటుంది. కొంత లాక్ ఇన్ పీరియడ్ దాటిన తర్వాత వాటిని ప్రీ పేమెంట్ చేసి క్లోజ్ చేసుకోవచ్చు. కొన్ని బ్యాంకులు మాత్రం ముందస్తు చెల్లింపు చార్జీలను వసూలు చేస్తాయి. ఈఎంఐ చెల్లించకపోతే.. మీరు క్రెడిట్ కార్డుపై రుణానికి సంబంధించిన ఈఎంఐలు సక్రమంగా చెల్లించకపోతే డిఫాల్టర్ గా మారతారు. అప్పుడు అది మీ క్రెడిట్ స్కోర్ పై తీవ్ర ప్రభావం పడుతుంది. ఇది భవిష్యత్తులో రుణాలు రాకుండా చేస్తుంది. టాప్ అప్ రుణాలు తీసుకునే అవకాశం కూడా ఉండదు.

## అరబిందో చైనా ప్లాంట్ రెడీ




న్యూఢిల్లీ: చైనాలో ఏర్పాటు చేసిన తయారీ ప్లాంట్ వచ్చే క్వార్టర్‌లో ప్రారంభమవుతుం దని అరబిందో ఫార్మా ప్రకటించింది. 2025-26 లో పూర్తి స్థాయిలో పనిచేస్తుందని కంపెనీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ సంతానం సుబ్రమణియన్ అన్నారు. ఈ హైదరాబాద్ కంపెనీ చైనా ఫ్యాక్టరీని నవంబర్-డిసెంబర్ టైమ్‌లో ప్రారంభించి, వచ్చే ఏడాది మార్చి క్వార్టర్‌లో తయారీ కెపాసిటీ పెంచాలని చూస్తోంది. యూఎస్, చైనాలో కొత్త మందులను అమ్మడానికి అనుమతుల కోసం ఎదురుచూస్తున్నామని, చైనా మార్కెట్ నుంచి మరికొన్నేళ్లలో రెవెన్యూ పుంజుకుంటుందని సుబ్రమణియన్ చెప్పారు. ఈ ఏడాది మాత్రం సేల్స్, వాల్యూ తక్కువగా ఉంటుందన్నారు. ఆంధ్రాలోని పెన్-జీ (పెన్సిలిన్) ప్లాంట్‌లో ప్రొడక్షన్ ఈ ఏడాది అక్టోబర్ నుంచి పుంజుకుంటుందని వివరించారు. అరబిందో ఫార్మా రూ.2,400 కోట్లతో ఆంధ్రప్రదేశ్‌లో పెన్-జీ ప్లాంట్‌ను నిర్మించింది. ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ (పీఎల్ఐ) కింద అర్హత పొందింది. ఈ ప్లాంట్ కెపాసిటీ ఏడాదికి 15 వేల టన్నులు. యూఎస్ మార్కెట్‌లో ప్రస్తుతం ఉన్న ధరలు కొనసాగుతాయని సుబ్రమణియన్ అన్నారు. యూరప్ మార్కెట్‌లో గ్రోత్ కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇబిటా 21-22 శాతం పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. అరబిందో ఫార్మాకు ఈ ఏడాది జూన్ క్వార్టర్‌లో రూ.919 కోట్ల నికర లాభం వచ్చింది.

## దూసుకుపోతున్న అదానీ గ్రూప్




న్యూఢిల్లీ: అదానీ గ్రూప్ ఆపరేటింగ్ ప్రాఫిట్ పెరుగుతోంది. ఈ ఏడాది జూన్ క్వార్టర్‌లో ఈ గ్రూప్ ఇబిటా (ట్యాక్స్‌లు, వడ్డీలు, ఇతరత్రాకు ముందు ప్రాఫిట్) కిందటేడాది జూన్ క్వార్టర్‌తో పోలిస్తే 32.87 శాతం పెరిగి రూ. 22,570 కోట్లకు చేరుకుంది. గత 12 నెలలను పరిగణనలోకి తీసుకుంటే గ్రూప్ ఇబిటా ఏడాది ప్రాతిపదికన 45.13 శాతం పెరిగి రూ.79,180 కోట్లకు చేరుకుంది. కీలకమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బిజినెస్ మంచి పెర్ఫార్మెన్స్ చేస్తోందని అదానీ గ్రూప్ ఓ స్టేట్‌మెంట్‌లో పేర్కొంది. మొత్తం ఇబిటాలో కోర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బిజినెస్‌ల వాటా 80 శాతం ఉందని వివరించింది. కిందటేడాది జూన్ క్వార్టర్‌తో పోలిస్తే ఈ ఏడాది జూన్ క్వార్టర్‌లో 41.6 శాతం గ్రోత్ నమోదు చేసిందని తెలిపింది. అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ పవర్, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ పోర్ట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బిజినెస్‌లలో ఉన్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ - జూన్ క్వార్టర్‌లోఈ గ్రూప్ నికర లాభం రూ.10,279 కోట్లకు పెరిగింది. ఇది కిందటేడాది జూన్ క్వార్టర్‌లో వచ్చిన ప్రాఫిట్‌తో పోలిస్తే 50 శాతం ఎక్కువ. అదానీ ఎంటర్‌ప్రైజెస్ నికర లాభం ఈ ఏడాది జూన్ క్వార్టర్‌లో ఏడాది ప్రాతిపదికన రెండింతలు పెరిగి రూ.1,776 కోట్లకు చేరుకుంది. అదానీ గ్రీన్ ఎనర్జీ నికర లాభం రూ. 629 కోట్లకు, అదానీ పవర్ నెట్ ప్రాఫిట్ రూ.3,490 కోట్లకు, అదానీ పోర్ట్స్ లాభం రూ.3,107 కోట్లకు ఎగిసింది. అదానీ టోటల్ గ్యాస్ నికర లాభం తక్కువగా పెరిగింది. ఈ ఏడాది జూన్ క్వార్టర్‌లో ఈ కంపెనీ ప్రాఫిట్ 14.4 శాతం వృద్ధి చెంది రూ.172 కోట్లకు చేరుకుంది. ఇతర ఇన్‌ఫ్రా బిజినెస్‌లు అదానీ న్యూ ఇండస్ట్రీస్, ఎయిర్‌పోర్ట్స్, రోడ్స్ అదానీ ఎంటర్‌ప్రైజెస్ కింద ఉన్నాయి.


## మూతపడుతున్న స్టోర్లు.. ఆగిన బిజినెస్ విస్తరణ



న్యూఢిల్లీ: రిలయన్స్, టైటాన్, రేమండ్ వంటి రిటైల్ కంపెనీలు పెద్ద మొత్తంలో ఉద్యోగులను తీసేశాయి. కిందటి ఆర్థిక సంవత్సరంలో దేశంలోని రిటైల్ కంపెనీలు సుమారు 26 వేల మందిని ఇంటికి పంపించేశాయని అంచనా. దీంతో రిటైల్ ఇండస్ట్రీలో ఉద్యోగుల సంఖ్య 4,55,000 నుంచి 4,29,000 కు తగ్గింది. ఉద్యోగులను తొలగించిన కంపెనీల్లో లైఫ్‌స్టైల్, గ్రోసరీ, క్విక్‌కామర్స్ సెగ్మెంట్‌లకు చెందిన 12 లిస్టెడ్ కంపెనీలు ఉన్నాయి. అంతకు ముందు రెండు ఆర్థిక సంవత్సరాల్లో ఇవి భారీగా నియామకాలు చేపట్టాయని, కానీ డిమాండ్ పడిపోవడంతో తాజాగా ఉద్యోగులను తీసేస్తున్నాయని ఎకనామిక్ టైమ్స్ రిపోర్ట్ చేసింది. కాంట్రాక్ట్ ఉద్యోగులను కూడా కలుపుకుంటే ఉద్యోగుల కోత ఇంకా ఎక్కువగా ఉంది. రిలయన్స్ రిటైల్, టైటాన్, రేమండ్, పేజ్, స్పెన్సర్స్ కాంట్రాక్ట్ ఉద్యోగులను కూడా కలుపుకొని మొత్తం 52 వేల మంది ఉద్యోగులను 2023-24 లో తొలగించాయి. వీటి మొత్తం వర్క్‌ఫోర్స్‌లో ఇది 17 శాతానికి సమానం. దుస్తులు, లైఫ్‌స్టైల్, ఎలక్ట్రానిక్స్ వంటి నాన్ ఎసెన్షియల్ ప్రొడక్ట్‌లపై వినియోగదారులు చేసే ఖర్చులు తగ్గాయి. ఫలితంగా 2022 దీపావళి తర్వాత రిటైలర్ల సేల్స్ గ్రోత్ 4 శాతానికి పడిపోయింది. ఇన్‌ఫ్లేషన్ పెరగడం, వడ్డీ రేట్లు ఎక్కువవ్వడం, ఐటీ సెక్టార్‌లో ఉద్యోగాల కోత వంటివి వినియోగదారుల ఖర్చులు తగ్గడానికి కారణమయ్యాయి. సేల్స్ పెరగకపోవడంతో రిటైల్ కంపెనీలు తమ స్టోర్లను విస్తరించడానికి ఒకటికిరెండుసార్లు ఆలోచిస్తున్నాయి. కంపెనీల స్టోర్ల విస్తరణ గత ఐదేళ్లలో తక్కువైన 9 శాతం రేటుతో కొనసాగుతోంది. ఫలితంగా టాప్ ఎనిమిది సిటీల్లో 2023 లో 71 లక్షల చదరపు అడుగు స్పేస్ తీసుకున్న రిటైల్ సెక్టార్, ఈ ఏడాది 60-65 లక్షల చదరపు అడుగుల స్పేస్ తీసుకుంటుందని సీబీఆర్ఈ అంచనా వేస్తోంది.

# టెస్ట్ క్రికెట్‌కు రహానే, పుజారా రిటైర్మెంట్?






భారత వెటరన్ ప్లేయర్లు.. టెస్ట్ స్పెషలిస్ట్ అజింక్య రహానే, చతేశ్వర్ పుజారా ఇకపై టీమిండియాలో కనిపించడం కష్టంగానే కనిపిస్తుంది. దశాబ్దకాలంగా భారత టెస్ట్ జట్టులో కీలక పాత్ర పోషించి ద్రావిడ్, లక్ష్మణ్ వారసులుగా పేరు తెచ్చుకున్నారు. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ వంటి దేశాలలో భారత్ సాధించిన విజయాల్లో వీరు కీలక పాత్ర పోషించారు. మూడో స్థానంలో పుజారా అడ్డుగోడలా నిలబడితే.. ఐదో స్థానంలో రహానే నిలకడగా రాణించాడు. బాగా టెస్టుల్లో వీరి స్థానం సుస్థిరం చేసుకున్నారు. పుజారా, రహానే లకు ప్రస్తుతం గడ్డు కాలం నడుస్తుంది. వీరు కంబ్యాక్ ఇవ్వడం కూడా కష్టంగానే కనిపిస్తుంది. తాజాగా సెలక్టర్లు వీరిని దులీప్ ట్రోఫీకి సెలక్ట్ చేయకపోవడంతో వీరి భవిష్యత్ ప్రశ్నర్థకంగా మారింది. దేశవాళీ టోర్నీ దులీప్ ట్రోఫీకి వీరు ఎంపిక కాకపోవడంతో వీరి రిటైర్మెంట్ పై వార్తలు వస్తున్నాయి. వీరికి భారత జట్టులో చోటు లేదని సెలక్టర్లు సంకేతాలు ఇచ్చినట్టు స్పష్టంగా అర్థమవుతుంది. చివరి రంజీ సీజన్ లో అద్భుతంగా రాణించినా పుజారాకు నిరాశ తప్పలేదు. మరోవైపు ఇంగ్లాండ్ కౌంటీల్లో రహానే అదరగొడుతున్న పట్టించుకోవడం లేదు. వయసు 35 కావడంతో వీరి దారులు మూసుకుపోయినట్టుగానే కనిపిస్తున్నాయి. దులీప్ ట్రోఫీకి వీరు ఎంపిక కాకపోతే వీరి టెస్ట్ కెరీర్ దాదాపుగా ముగిసినట్టే. 2023 దక్షిణాఫ్రికా టూర్ లో భాగంగా టెస్టు జట్టు నుంచి ఈ వెటరన్ బ్యాటర్లను సెలక్టర్లు తప్పించిన సంగతి తెలిసిందే. 2020 నుండి పుజారా ఫామ్ దిగజారుతూ వస్తుంది. గత నాలుగేళ్లలో ఈ వెటరన్ ప్లేయర్ 28 టెస్టు మ్యాచ్ లాడితే యావరేజ్ 30 కంటే తక్కువగానే ఉంది. కేవలం ఒకసారి మాత్రమే మూడంకెల స్కోర్ ను చేరుకోగలిగాడు. నిలకడగా రాణించలేకపోవడం పుజారాకు మైనస్ గా మారింది. రహానే 2022 లో దక్షిణాఫ్రికా సిరీస్ తర్వాత పేలవ ఫామ్ తో టెస్టు జట్టులో స్థానం కోల్పోయాడు.

# స్పోర్ట్స్


## షూటింగ్ జూనియర్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌కు గుంటూరు




పెరూ దేశం లిమాలో సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ ఆరు వరకు జరగనున్న జూనియర్ వరల్డ్ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశం తరఫున ప్రాతినిధ్యం వహించేందుకు గుంటూరు శ్రీనగర్ కాలనీకి చెందిన నేలవల్లి ముఖేష్ ఎంపికయ్యారు. నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఈ పోటీల్లో దేశానికి ప్రాతినిధ్యం వహించనున్న క్రీడాకారుల జాబితాను ఆదివారం ప్రకటించింది. గత ఆరు నెలలుగా పలు విభాగాల్లో జరిగిన సెలక్షన్ ట్రైల్స్‌లో విశేష ప్రతిభ కనబరిచిన ముఖేష్ మొత్తం ఆరు విభాగాలలో పది పతకాలకు పోటీ పడనున్నారు. పది మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత విభాగంతో పాటు మిక్స్డ్ విభాగంలోనూ, 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టల్, స్పోర్ట్స్ పిస్టల్, స్టాండర్డ్ పిస్టల్ 3 విభాగాల్లో వ్యక్తిగత, టీం విభాలకు ఎంపికయ్యారు. 50 మీటర్ల ఫ్రీ పిస్టల్ విభాగంలోనూ ముఖేష్ జాతీయ జట్టుకు ఎంపికయ్యాడు. ముఖేష్ షూటింగ్ శిక్షణ ప్రారంభించిన తొలినాళ్లలో, గుంటూరులోని అమరావతి రోడ్డులోని ఇండియన్ అకాడమీ ఆఫ్ షూటింగ్ స్పోర్ట్స్‌లో సుబ్రహ్మణ్యేశ్వరరావు శిక్షణలో పది మీటర్ల ఎయిర్ పిస్టల్ భాగంలో జాతీయస్థాయికి చేరుకున్నాడు. అనంతరం మెరుగైన శిక్షణ కోసం పూణేలోని ఒలింపిక్ మెడలిస్ట్ గగన్ నారంగ్‌కు చెందిన గన్ ఫర్ గ్లోరీ షూటింగ్ అకాడమీలో గత రెండేళ్లుగా పది మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంతో పాటు 25 మీటర్లు, 50 మీటర్ల పిస్టల్‌లోని పలు విభాగాల్లో అంతర్జాతీయ స్థాయి కోచ్‌లు సి.కె చౌదరి, ఓవ్ కనీవ్‌ల శిక్షణలో జాతీయస్థాయిలో విశేషంగా రాణిస్తున్నారు. గత మూడేళ్ల నుంచి ముఖేష్ జాతీయ స్థాయిలో నేషనల్ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌తోపాటు, ఖేలో ఇండియా గేమ్స్‌లో కూడా రాష్ట్రానికి పదుల సంఖ్యలో పతకాలు అందించారు.

# పతక విజేతలకు హర్యానా ప్రభుత్వం ఊహించని గిఫ్ట్





అలాగే రెజ్లింగ్‌లో కాంస్య పతకం సాధించిన యువ రెజ్లర్ అమన్ సెహ్రావత్‌కు రూ.2.50 కోట్లు అందించారు. దీని ద్వారా పారిస్ ఒలింపిక్స్‌లో రాణించిన రాష్ట్ర క్రీడాకారులకు హర్యానా ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఇచ్చి ప్రోత్సహించింది. మను భాకర్‌తో కలిసి ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ షూటింగ్‌లో కాంస్య పతకం సాధించిన సరబ్‌జోత్‌సింగ్‌కు హర్యానా ప్రభుత్వం 2.5 కోట్లు బహుకరించింది. పారిస్ ఒలింపిక్స్‌లో పతకాలు సాధించిన రాష్ట్ర అథ్లెట్లకు హర్యానా ప్రభుత్వం ప్రైజ్ మనీ ప్రకటించింది. ఈ ప్రైజ్ మనీలో యువ షూటర్ మను భాకర్ రూ.5 కోట్లు అందుకోనున్నారు. జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా రూ.4 కోట్లు అందుకోనున్నాడు. పారిస్ ఒలింపిక్స్‌లో మను భాకర్ 2 కాంస్య పతకాలు సాధించింది. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ సింగిల్స్, మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో కాంస్య పతకాన్ని గెలుచుకుంది. భారత్ తరపున ఒలింపిక్ ఎడిషన్‌లో రెండు పతకాలు సాధించినందుకు మను భాకర్‌కు 5 కోట్లు ఇచ్చారు. జావెలిన్ త్రోలో రజత పతకం సాధించిన నీరజ్ చోప్రాకు రూ.4 కోట్లు ప్రైజ్ మనీ లభించింది. టోక్యో ఒలింపిక్స్‌లో బంగారు పతకం సాధించిన నీరజ్ పారిస్ ఒలింపిక్స్‌లో 89.45 మీటర్లు మాత్రమే విసిరాడు. దీంతో రెండో స్థానం సాధించి రజత పతకాన్ని కైవసం చేసుకున్నాడు. మను భాకర్‌తో కలిసి ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ షూటింగ్‌లో కాంస్య పతకం సాధించిన సరబ్‌జోత్‌సింగ్‌కు హర్యానా ప్రభుత్వం 2.5 కోట్లు బహుకరించింది. అలాగే రెజ్లింగ్‌లో కాంస్య పతకం సాధించిన యువ రెజ్లర్ అమన్ సెహ్రావత్‌కు రూ.2.50 కోట్లు అందించారు. దీని ద్వారా పారిస్ ఒలింపిక్స్‌లో రాణించిన రాష్ట్ర క్రీడాకారులకు హర్యానా ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఇచ్చి ప్రోత్సహించింది.




# లక్కీ భాస్కర్ థియేటర్లలోకి వచ్చేది అప్పుడే..

మాలీవుడ్ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ 'లక్కీ భాస్కర్' వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో విడుదల చేసిన టీజర్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది. ముందుగా ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 27న విడుదల చేయాలని నిర్ణయించారు. అయితే బాక్సాఫీస్ ఫైట్‌ను దృష్టిలో పెట్టుకొని ఎవరూ ఊహించని విధంగా ప్రీ పోన్ చేస్తూ సెప్టెంబర్ 7న వస్తున్నట్టు చెప్పారు. తాజాగా లక్కీ భాస్కర్ మరోసారి వాయిదా పడుతున్నట్టు వార్తలు తెరపైకి వచ్చాయి. అదే నిజమైంది. ఈ మూవీని దీపావళి కానుకగా అక్టోబర్ 31న విడుదల చేస్తున్నామని మేకర్స్ ప్రకటించారు. విడుదలను వాయిదా వేయడం సోషల్ మీడియాలో ప్రభావం చూపుతుంది.. కానీ ఇది మా సినిమా నాణ్యతకు చాలా అవసరం.. ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో మీ దీపావళిని ప్రత్యేకంగా జరిపేందుకు సిద్ధంగా ఉన్నాం. 2024 అక్టోబర్ 31న గ్రాండ్‌గా రిలీజ్ కానుందని ట్వీట్ చేస్తూ విడుదల చేసిన పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. దుల్కర్ సల్మాన్ ఈ చిత్రంలో బ్యాంక్ ఉద్యోగిగా కనిపించనున్నాడు. ఇప్పటికే విడుదల చేసిన టీజర్‌లో అతడొక సాధారణ వ్యక్తి. సాధారణ భారతీయ మధ్యతరగతి వ్యక్తి.. నమ్మదగిన వ్యక్తి.. ఒక సాధారణ బ్యాంక్ ఉద్యోగి ఖాతాలో ఇంత డబ్బా.. మధ్యతరగతి బ్యాంక్ ఉద్యోగి ఖాతాలోకి అంత డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందనేది సస్పెన్స్‌లో పెడుతూ సాగే సన్నివేశాలు సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మిస్తుండగా.. జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు.ంం

# అజిత్ కుమార్ విదాముయార్చి రిలీజ్ డేట్ వచ్చేసింది..

కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ వరుస సినిమాలతో అభిమానులకు వినోదాన్ని పంచే పనిలో బిజీగా ఉన్నాడని తెలిసిందే. ఈ స్టార్ యాక్టర్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి విదాముయార్చి మగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తున్నాడు. ఏకే 62గా తెరకెక్కుతున్న ఈ ప్రాజెక్టులో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ చిత్రాన్ని దీపావళి కానుకగా రిలీజ్ చేయనున్నారు మేకర్స్. ప్రపంచవ్యాప్తంగా అక్టోబర్ 31న గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు కొత్త పోస్టర్ ఒకటి నెట్టింట చక్కర్లు కొడుతుండగా.. మేకర్స్ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. స్టైలిష్ బ్లాక్ గాగుల్స్ పెట్టుకున్న అజిత్ కుమార్ డ్రైవింగ్‌లో ఉన్నట్టుగా కనిపిస్తున్న లుక్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో కోలీవుడ్ నటుడు ఆరవ్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇటీవలే స్టైలిష్ గాగుల్స్ పెట్టుకున్న ఆరవ్ ఓ ట్రక్కులో నుంచి దిగుతున్న లుక్ విడుదల చేయగా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. మరోవైపు కీలక పాత్రలో నటిస్తోన్న యాక్షన్ కింగ్ అర్జున్ సార్జా రోడ్డుపై నిలబడి ఉన్న స్టైలిష్ లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ చిత్రాన్ని లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడని తెలిసిందే. యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో వస్తోన్న విదాముయార్చిలో బాలీవుడ్ స్టార్ హీరో సంజయ్ దత్ (%ఖుఅయిఖుఎంఎబ్%) విలన్‌గా నటిస్తున్నాడు. అజిత్ కుమార్ దీంతోపాటు అధిక్ రవిచంద్రన్ డైరెక్షన్‌లో నటిస్తున్నాడు. ఏకే 63గా రాబోతున్న ఈ చిత్రానికి గుడ్ బ్యాడ్ అగ్లీ టైటిల్‌తో రానుంది.




# రకుల్ లైఫ్‌లో ఊహించని ట్విస్ట్‌లు

టాలీవుడ్ ఇండస్ట్రీలో ఎంతో మంది హీరోయిన్లు ఉన్న సంగతి తెలిసిందే. అందులో కొంతమంది సక్సెస్ అవుతుంటే మరికొంతమంది అట్టర్ ఫ్లాప్ అవుతున్నారు. కొంతమంది హీరోయిన్లు అతి తక్కువ కాలంలోనే ఇండస్ట్రీని ఏలుతున్నారు. అలాంటి హీరోయిన్లలో రకుల్ ప్రీత్ సింగ్ ఒకరు. టాలీవుడ్ స్టార్ హీరోయిన్రకుల్ ప్రీత్ సింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. టాలీవుడ్ ఇండస్ట్రీలో ఉన్న స్టార్ హీరోలు అందరి సరసన సినిమాలు చేసింది ఈ బ్యూటీ. టాలీవుడ్ ఇండస్ట్రీలో ఉన్న మహేష్ బాబు ఎన్టీఆర్ అల్లు అర్జున్ లాంటి స్టార్ హీరోల సరసన చేయడమే కాకుండా రామ్ చరణ్ తో కూడా ఓ సినిమా చేసి అందరిని మెప్పించింది. తెలుగు ఇండస్ట్రీలో నెంబర్ వన్ హీరోయిన్గా అమ్మనట్టి వరకు వెలుగొందిన రకుల్ ఇప్పుడు డీలపడింది. అయితే టాలీవుడ్ ఇండస్ట్రీలో పోటీ ఎక్కువ పెరగడంతో రకుల్కు ఎక్కువగా చాన్సులు రావడం లేదు. దాంతో ఆమె స్థానాన్ని ఇతరులు కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారు.ముఖ్యంగా పూజ హెగ్డే, శ్రీ లీలా రష్మిక మందన లాంటి హీరోయిన్లు ఇండస్ట్రీలో రాణిస్తుండటంతో... రకుల్ ప్రీత్ సింగ్కు చాన్సులు లేకుండా పోయాయి. అదే సమయంలో టాలీవుడ్ ఇండస్ట్రీ ని వదిలేసి బాలీవుడ్ వైపు చూస్తోంది. దీంతో టాలీవుడ్ ఇండస్ట్రీలో ఎక్కువగా చాన్సులు దక్కించుకోవడం లేదు. ఇక ఇటీవల భారతీయుడు రెండవ భాగం సినిమా కూడా అట్టర్ ఫ్లాప్ అయింది. దీంతో రకుల్ కు పెద్దగా క్రేజ్ దక్కలేదు. ఇటీవల పెళ్లి చేసుకున్న రకుల్ తాజాగా సంచలన వ్యాఖ్యలు చేసింది.





# నా ఫేవరేట్ నా పెళ్ళాం..

దిల్ రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందు తోన్న తాజా చిత్రం 'జనక అయితే గనక'. శిరీష్ సమర్పణలో హర్షిత్ రెడ్డి, హన్షిత ఈ సినిమాను నిర్మించారు. సుహాస్ హీరోగా నటిం చిన ఈ చిత్రాన్ని సందీప్ రెడ్డి బండ్ల డైరెక్ట్ చేశారు. సెప్టెంబర్ 7న ఈ సినిమా గ్రాండ్ రిలీజ్ కానుంది. హీరో సుహాస్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం ఈ సినిమా నుంచి 'నా ఫేవరేట్ నా పెళ్లాం' సాంగ్‌ను లాంచ్ చేశారు. సంగీత దర్శకుడు విజరు బుల్గానిన్ స్వరాలు సమకూర్చిన ఈ పాటకు కృష్ణకాంత్ సాహిత్యం అందించారు. నిర్మాత హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ, 'యూనిక్ పాయింట్‌తో రాబోతున్న ఇంట్రెస్టింగ్ స్టోరీ ఇది. ప్రతీ భర్త తన భార్యకు డేడికేట్ చేయాల్సిన పాటే ' అని అన్నారు. 'ఈ స్టోరీని నాకు వినిపించిన హర్షిత్, హన్షితకి, జీవితంలో మరచిపోలేని సినిమా ఇచ్చిన మా డైరెక్టర్‌కి థ్యాంక్స్' అని హీరో సుహాస్ చెప్పారు. నిర్మాత దిల్‌రాజు మాట్లాడుతూ,'మిడిల్ క్లాస్ అబ్బాయి.. పెళ్లి చేసుకున్న తర్వాత పిల్లలు వద్దనుకుంటాడు. ఎందుకు పిల్లలు వద్దనుకుంటున్నాడు అనేదే ఈ కథ. డైరెక్టర్ తన రియల్ లైఫ్‌లో చూసిన ఇన్సిడెన్స్‌ను బేస్ చేసుకుని కథను రాశారు. సినిమా చూశాను. ఓ మంచి సినిమాను మీరు చూడబోతున్నారనే నమ్మకంతో ఉన్నాం' అని తెలిపారు.

PMR Publication,Thurkayamjal 4-136/12, 9100900918